www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 11 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 281 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

- అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం
- మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతున్నం
- 39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
- అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం
- మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- మీడయా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

## పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే,

- కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించింది నేనే,
- కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు,
- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు ,
- తెలంగాణ కోసం ఎన్నిసార్లూ అయినా ఢిల్లీకి వెళ్తా

**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):** ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు



2 లో..

## గ్రూప్-1 పరీక్షల ఫలితాలు విడుదల

**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):** ఎట్టకేలకు తెలంగాణ గ్రూప్-1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

## ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్



**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ

2 లో..



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**యాదగిరిగుట్ట,మార్చి10( వెలుతురు):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## సత్యం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 10:** తెలంగాణ సిపిఐ రాష్ట్ర పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగానల్గొండ జిల్లా సీపీఐ కార్యదర్శి నెల్లికంటి సత్యం సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు, ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కూనం నేని సాంబశివరావుతో నెల్లికంటి సత్యం భేటీ అయ్యారు, ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలతో సమావేశమయ్యారు, ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు రాష్ట్ర ప్రజా నాట్య మండలి అధ్యక్షులు కూర్మిద్దే శ్రీనివాస్, పల్లె నర్సింహ, బచ్చనగోని గాలయ్య యాదవ్ ఇతర సీపీఐ నాయకులు పాల్గొన్నారు,

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఎర...

- సైబర్ నేరగాళ్ల వలలో థాయ్ లాండ్ లో బందీగా మారిన యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం....
- 540 మంది బందీలకు విముక్తి
- ప్రత్యేక విమానంలో భారత్ కు రాక
- ఏపీ, తెలంగాణకు చెందిన పలువురికి సైతం విముక్తి

2 లో..



**న్యూఢిల్లీ వెలుతురు మార్చి 10:** ఉద్యోగాల కోసమని వెళ్లి థాయ్‌లాండ్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్ లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న వందలాది మంది భారతీయ

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

- నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు
- సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు
- బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్







**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):** ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు

2 లో..

## అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

- గవర్నర్ ప్రసంగం రోజు..బడ్జెట్ రోజు వస్తారు
- వెల్లడించిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



2 లో..

## ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో, మార్చి 10:** జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రిగారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్దిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి.వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం

2 లో..

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

### నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ
### రెండు తెలుగు రాష్ట్రాల్లో పది స్థానాలకు పోటీ
### పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం

**హైదరాబాద్/అమరావతి,మార్చి10( వెలుతురు):** రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది. నామినేషన్లను పరిశీలించాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్

2 లో..



## ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై చర్చకు పట్టు

- దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య
- లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్



**న్యూఢిల్లీ,మార్చి10( వెలుతురు):** ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని

2 లో..

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

- టిడిపి నుంచి ముగ్గురు నామినేషన్ దాఖలు
- బిజెపి నుంచి సోము వీర్రాజు నామినేషన్
- హాజరైన మంత్రులు లోకేశ్, అచ్చన్నాయుడు



**అమరావతి,మార్చి10( వెలుతురు):** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు.

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్

ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్య జరిగిన సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ ఈ తీర్పుపై స్పందించారు. ఈ కేసులో కీలక విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆలస్యం అయినా.. బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పడానికి తాజా తీర్పు నిదర్శనం అన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సాక్షులకు ఆయన అభినందలు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ్.. హైడ్రా కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

ఈ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉభయసభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. గవర్నర్ ప్రసంగానికి కెసిఆర్ హాజరవుతారని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలోనూ కేసీఆర్ పాల్గొంటారని వెల్లడించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్.. మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎల్లుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడమే మంచిదని ఒక కొడుకుగా తన అభిప్రాయమని చెప్పారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని అన్నారు. వాళ్ల పిచ్చి మాటలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడుకుగా తన అభిప్రాయమని వివరించారు.బీఆర్ఎస్ సభకు వరంగల్ అనువైన ప్రాంతమని కేటీఆర్ తెలిపారు. అన్ని రకాల రవాణా సదుపాయం ఉందని పేర్కొన్నారు. ప్లీనరీ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున రెండు సభలు పెడితే ఇబ్బంది అని భావించామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాధమిక స్థాయిలోనే గుర్తించాలి. అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలి. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదని మంత్రి వెల్లడించారు,

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయశాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యంను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ఆయన పేరును రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.ప్రస్తుతం సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. సత్యం పేరును ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. సీనియర్‌నేత చాడ వెంకట్‌రెడ్డి పేరునూ ప్రతిపాదించగా.. తాను పోటీలో ఉండటం లేదని ఆయన ప్రకటించారు. దీంతో సత్యం పేరును సీపీఐ రాష్ట్ర కార్యవర్గం ఖరారు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడు స్థానంలో పోటీ చేయాల్సిందేనని సీపీఐ నల్గొండ జిల్లా నాయకత్వం పట్టుబట్టింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని కేటాయించిందని వివరిస్తూ భవిష్యత్తులో వచ్చే ఎమ్మెల్సీ స్థానాన్ని ఇస్తామని నెల్లికంటి సత్యంకు పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ మేరకు తాజాగా ఖరారు చేశారు. 1969లో జన్మించిన నెల్లికంటి సత్యం మునుగోడు మండలం ఎల్లలగూడెం గ్రామవాసి. పొలిటికల్ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బీసీ వర్గానికి చెందిన ఆయనకు సీపీఐ ఉద్యమ నాయకుడిగా పేరుంది. 1985 నుంచి 2000 వరకు పార్టీ యువజన విభాగం ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా ఉన్నారు. 2010–2016 వరకు మునుగోడు మండల కార్యదర్శిగా, 2016 నుంచి నల్గొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శిగా, 2020 నుంచి జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. స్నేహధర్మాన్ని పాటిస్తూ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ పార్టీ అగ్రనేతలు ఖర్గే, సోనియాగాంధీ.., సీఎం రేవంత్, ఉపముఖ్యమంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదేపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరఫున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. తరవాత బిజెపి నుంచి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల కోటాలో ప్రకటించిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు ,బీజెపీ కి చెందిన సోమువీర్రాజు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తుదుపరి బీజేపీ కి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి ,రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజేపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు,ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా' అని సీఎం పేర్కొన్నారు. అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

### పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే,

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

# విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఎర...

యువతకు విముక్తి లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యంతో వీరందరినీ స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. మొత్తం 540 మంది బందీలను గుర్తించగా వీరిలో తెలంగాణ, ఏపీకి చెందిన 42 మందిని గుర్తించారు. వీరందరినీ 270 మంది చొప్పున రెండు విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలుత వీరిని థాయ్‌లాండ్‌లోని మై సోట్ పట్టణానికి తరలించిన అక్కడి అధికారులు అక్కడి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తరలిస్తున్నారు. సోమవారం రోజున 270 మందితో కూడిన తొలి విమానం థాయ్‌లాండ్‌లోని మై సోట్ నుంచి ఢిల్లీకి బయల్దేరింది. మంగళవారం మరో 270 మందితో రెండో విమానం ఇండియాకు రానుంది. ప్రస్తుతం వీరంతా మయన్మార్‌లోని మేవాడీ జిల్లాలో ఆర్మీ పరిరక్షణలో ఉన్నారు. వీరందరినీ మంగళవారం ఉదయం మయన్మార్ ఆర్మీ ట్రక్కుల్లో తొలుత థాయ్‌లాండ్‌లోని మైసోట్‌కు, అక్కడ ప్రత్యేక ఆర్మీ విమానంలో ఇండియాకు తీసుకురానున్నారు. వాస్తవానికి వీరంతా విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు వెళ్లి అక్కడ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు. థాయ్‌లాండ్ కేంద్రంగా వీరందరికీ ఉద్యోగాలిప్పిస్తామని స్థానిక ఏజెంట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు ఆయా యువతకు ఆశ చూపారు. వారికి ఉద్యోగాలు ఖరారయ్యాయని నమ్మబలికిన ఏజెంట్లు థాయ్‌లాండ్‌తోపాటు పొరుగున్న కంబోడియా, లావోస్, మయన్మార్‌లలో పలు సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో వీరిని విక్రయించారు. అక్కడికి వెళ్లాక వారితో బలవంతంగా ఆన్‌లైన్ నేరాలు చేయిస్తున్నారు. ఒకవేళ సైబర్ నేరాలు చేయకపోతే యువతీ, యువకులకు కరెంటు షాకులిచ్చి హింసిస్తారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువకుడు ఇలాగే కొలువు కోసం వెళ్లి బందీగా మారిన విషయం మీడియాలో వచ్చింది. వెంటనే స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వారిని రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. భారత విదేశాంగశాఖకు స్వయంగా లేఖ రాశారు. మయన్మార్, థాయ్‌లాండ్ దౌత్యకార్యాలయాలను అప్రమత్తం చేశారు. ఈ నేఫథ్యంలో మయన్మార్ ప్రభుత్వం తన ఆర్మీని పంపి సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లలో బంధీలుగా ఉన్న భారతీయులను రక్షించింది. అనంతరం బండి సంజయ్ చొరవతో కేంద్రం వారందరినీ స్వదేశానికి రప్పిస్తుండటం గమనార్హం.

# ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం దీనిపై కొత్త చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకుని ఓటరు జాబితాల్లోని తప్పులను చూపించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉందన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సోం అసెంబ్లీల ఎన్నికలు వచ్చే సంవత్సరం జరగనున్నం దున ఆయా రాష్ట్రాల ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఎన్నో అవకతవలు వెల్లువలా చోటు చేసుకున్నాయని, ఇప్పుడు అవే తప్పులు పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా పొరపాట్లు ఎందుకు జరుగుతున్నాయో ఎలెక్షన్ కమిషన్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మరో ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపించారు. డూప్లికేట్ ఓటరు కార్డుల విషయమై అనేకసార్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెలుగు లోకి తెచ్చారని, దీనికి ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎప్పుడూ ఒకేలా సమాధానం చెబుతోందని ఆక్షేపించారు. కమిషన్ ఇచ్చిన సమాధానం ఎన్నికల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ధ్వజమెత్తారు. తప్పుల ఓటరు జాబితాలన్నవి తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని, ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో రూల్ 20 ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సరిగ్గా వ్యవహరించడం లేదని, అందువల్ల కమిషన్‌పై సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఓటర్ల జాబితాల్లోని తప్పులపై విపక్ష నాయకుడు , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చను లేవదీయడానికి ప్రయత్నించగా దానికి అనుమతి లభించలేదు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఈ సందర్భంగా చర్చకు అనుమతించక పోవడంపై వివరిస్తూ రూల్ 267 కింద డజను నోటీసులు వచ్చాయని, ఈరోజు జరగాల్సిన చర్చను పక్కన పెట్టి అత్యవసర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశాయని, కానీ అవన్నీ తిరస్కరించడమైందని పేర్కొన్నారు. దాంతో విపక్షాలు వాకౌట్ చేశాయి. ' ఓటర్ల జాబితాల నుంచి అకస్మాత్తుగా, అనవసరంగా ఓటర్లను తొలగించడం, డూప్లికేట్ ఓటరు కార్డులు, తదితర కీలకమైన అవకతవకలు మన ఎన్నికల వ్యవస్థ సమగ్రతను దెబ్బ తీస్తుంది. దీనిపై తక్షణం అప్రమత్తం కావడంతోపాటు పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఖర్గే తన ఎక్స్ పోస్టులో డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలకు ఈ భారీ ఎత్తున అక్రమాలు ప్రమాదకరంగా ఉంటున్నాయని హెచ్చరించారు. అందువల్ల పార్లమెంట్‌లో సమూలంగా చర్చ జరిగేలా చొరవ తీసుకోవడం మోడీ ప్రభుత్వానికి తప్పనిసరి అని సూచించారు. ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పరిరక్షించడం పార్లమెంట్ కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో డూప్లికేట్ ఓటరు కార్డులు ఉంటున్నాయని, ఇది ఓటరు గుర్తింపును, ఎన్నికల ప్రక్రియను తీవ్రంగా అణగదొక్కడమేనని విమర్శించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్య కేవలం ఆరు నెలల్లోనే అకస్మాత్తుగా కొన్ని లక్షల ఓటర్లు జబాతాల్లో చేరడాన్ని ప్రస్తావించారు. ఈ అవకతవకలను తమ పార్టీ లేవదీసిందని పేర్కొన్నారు. ఓటింగ్‌కు వినియోగించేలా ఓటరు ఫోటోలతో కూడిన జాబితాలను ఎక్సెల్ ఫార్మేట్‌లో ఉంచాలన్న తమ డిమాండ్‌కు ఎన్నికల కమిషన్ ఇంకా స్పందించలేదన్నారు.

### ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

రెడ్డి, ఎగ్గె మల్లేశం, మిర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎ÷-గగె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మిర్జా రియాజుల్ హాసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరఫున నాగబాబు, టీడీపీ తరఫున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరఫున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమివీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరఫున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించనుంది.

# ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 10:**
ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అదిలాబాద్ సాత్నాల మండలం లోని రామాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గం లో ఇప్పటివరకు 18 రామాలయ నిర్మాణాలు జరిగాయని పేర్కొన్నారు. ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. ఆలయాల నిర్మాణంతో గ్రామాలలో పండగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మికత మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. బిజెపి నాయకులు మహేష్. సంతోష్ రత్నాకర్ రెడ్డి. ఆదిత్య సురేష్ సుభాష్ వసంత్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్

- **ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం : కేటీఆర్**

**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):**
అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- **తొలిరోజు గవర్నర్ ప్రసంగం**
- **అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**



**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):**
ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల పన్నుల ఎగవేత

- **దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐటి సోదాలు**

**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):**




దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రిసీట్ ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. నంతరం వరసగా రెండు తెలుగు రాష్టాల్లోని వివిధ ప్రాంతాల్లో, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు. నగదు రూపంలో అధికంగా ఫీజులు వసూలు చేసి ప్రభుత్వానికి మాత్రం తక్కువగా చూపించారని ప్రాథమిక విచారణలో గుర్తించారని సమాచారం. అధికంగా ఫీజులు వసూలు చేస్తూ తప్పుడు లెక్కలు చూపించి పన్ను కట్టకుండా ఎగవేతకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, ఐటీ అధికారులు ఈ వివరాలను అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

# గురుప్రీత్ సింగ్ మృతి పట్ల సంతాపం

- సీఎం రేవంత్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 10:**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో పంజాబ్‌కు చెందిన మిషన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గురుప్రీత్ సింగ్ మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో 8 మంది ఆచూకీ లభించకపోగా, ఈరోజు గురుప్రీత్ సింగ్ గారి మృతదేహం లభ్యమైంది. గురుప్రీత్ సింగ్ మరణవార్త తెలిసి తీవ్ర సంతాపం తెలియజేసిన ముఖ్యమంత్రి వారి కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించారు. అమెరికాకు చెందిన రాబిన్‌సన్ కంపెనీ ఉద్యోగిగా గురుప్రీత్ సింగ్ టన్నెల్‌లో బోరింగ్ మిషన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. గురుప్రీత్ సింగ్ మరణించారని తెలిసి ముఖ్యమంత్రి తో పాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర సంతాపం, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున 25 లక్షల రూపాయల నష్టపరిహారం అందజేస్తామని ప్రకటించారు. మృతదేహాన్ని పంజాబ్‌లోని వారి స్వగ్రామానికి తరలించారు.

## రాజకీయ నేతల భూకబ్జాలు

- **హైడ్రా కమిషనర్‌కు ప్రజల ఫిర్యాదులు**

**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):**
అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని, వారిపై ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. పాసు పుస్తకాలను సృష్టించి పాత లేఅవుట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు.. లేఅవుట్లలో రహదారుల కబ్జాలు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు. మొత్తం 63 ఫిర్యాదులు అందుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్.. తుర్కయంజాల్, ప్రతాపసింగారం, బోడుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):**
మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



## సంపాదకీయం..

# విపక్షాల సమర్థతకు విషమ పరీక్ష !

పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేశంలో ఉన్న సమస్యయల దృష్ట్యా ఈ సమావేశాలే కీలకం. ఈ సమావేశాల్లో ఏ అంశంపై చర్చించాలి..చర్చించకూడదు.. సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవడమెలా అన్నది కూడా విపక్ష కాంగ్రెస్ చతురతపై ఆధారపడి ఉంది. అలాగే విపక్షాలు కూడా సమర్థత ప్రదర్శించాల్సి ఉంది. కేవలం అల్లరి చేసి వాకట్లు చేయడమో. ప్రతిష్టంభనతో సభ వాయిదా వేయించడం వల్లనో సమస్యలు చర్చకు రావు. ఇది గమనించి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. లేకుంటే అది విపక్ష పార్టీగా విఫలం అయినట్లే. ప్రధానంగా డిటిమిటేషన్ భయాలు, జనగణన,జిఎస్టీ, నిరుద్యోగం, ఔషధధరలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు వంటి ప్రధాన సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రధానంగా ఇప్పుడు డీలిమిటేషన్‌పై సర్వత్రా చర్చ నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై బిజెపి లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు మాత్రం సీట్లు తగ్గవని అంటున్నారు. ఇంతకీ ఇప్పుడున్న సీట్లు తగ్గవా లేక, పెరిగే సీట్లు తగ్గవా అన్నది స్పష్టం చేయకుండా గోడవాటం పిల్లిలా వ్యవహరిస్తున్నారు. అమెరికా తరహాలోనే భారత్ కూడా ప్రజ్యాస్వామ్య వ్యవస్థ కలిగిన సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. తాజాగా కులగణన అంటూ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. దీంతో సమాజంలో చీలిక తప్ప మరోటి రాదు. ఇది ఓ రకంగా అచ్చం రాజకీయ లబ్దికోసం చేస్తున్న డిమాండ్ తప్ప మరోటి కాదు. ఈ క్రమంలో 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా అప్పుడే నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా కేవలం జనాభా ప్తరాపిదకిగా కాకుండా మధ్యేమార్గం అవలంబించాల్సిన అసవరం ఇప్పుడు కనిపిస్తోంది. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు సిఎం స్టాలిన్ పోరుబాట పట్టారు. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడం ద్వారా దక్షిణ్యాది రాష్ట్రాలకు నషటం జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా వారి గళం పెద్దగా విన్పించడం లేదు. ఇప్పుడా సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం పట్టించుకోదు. సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీలో నిజాయితీ కొరవడింది. ఇదే సందర్భంలో జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించడం లేదు. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా పార్లమెంటులో దక్షిణాది వారి గళం వినిపించే వారి సంఖ్యా తగ్గుతుంది. ఈ రాష్ట్రాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం పెరుగుతంది. కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించాలన్నా, పెంచాలన్నా ఇప్పుడున్న సీట్ల సంఖ్యను అనివార్యంగా పెంచాలి. రాష్ట్రాల సైజు బట్టి సీట్లను పెంచడం కూడా ఆలోచించాలి. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ప్రకారం ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉంటే పేచీ ఉండదు. ఇకపోతే ప్రధానంగా మరో రాజ్యాంగ సవరణ కూడా చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు వరుసగా వారే ఎన్నికవుతూ వస్తున్నారు.. కలు,ధనబలం ద్వారా ఒక్కరే ఆరేడు పర్యాయాలు సభ్యులుగా ఉంటున్నారు. ఇది పోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్లు ఉన్న దేశంలో కొందరే నిరంతరంగా చట్టసభలను గబ్బిలాల్లో పట్టుకుని వెళ్లాడుతున్నారు. ఇందులో అన్ని పార్టీల వారూ ఉన్నారు. ఇది పోతేనే దేశం బాగుపడదు. అలాగే ప్రజాస్వామ్యం బలపడదు. దీనిపై బిజెపి దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం రెండు టర్మ్‌లకు మించి ఎన్నిక కాకుండా రాజ్యాంగ సవరణ చేయాలి. మూడో దఫాలో అధికారం చేపట్టిన మోడీ అనేక ఆశలు కల్పించారు. ఇలాంటి సంస్కరణలు చేపడితే ప్రజలు ఆమోదిస్తారు. హర్షిస్తారు. రాజకీయ పార్టీల నేతలు జీవితాంతం చట్టసభల్లో తిష్టవేయకుండా చేస్తే..దేశ ప్రయోజనాలు కాపాడిన వారు అవుతారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సచ్ఛీలతను చాటుకోవాల్సి ఉంది. ముందుగా మోడీ ఇందుకు సిద్ధం కావాలి.

## అసోంలో ఎస్టీ హోదా కోసం కోచ్-రాజ్‌బోంగ్షీల ఆందోళన


- మరోమారు సమస్యలను అమితష్ దృష్టికి తెచ్చే యత్నం

**గౌమతి,మార్చి10( వెలుతురు):**
అస్సాంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పర్యటన నేపథ్యంలో కోచ్-రాజ్‌బోంగ్షీలు ఎస్‌టి హోదా డిమాండును తిరిగి లేవనెత్తారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా అమిత్‌షా మార్చి 14న అస్సాం చేరుకోనున్నారు. పశ్చిమ అస్సాం, ఉత్తర పశ్చిమబెంగాల్ ప్రాంతాలలో నివసించే అతిపెద్ద ఆరు ప్రాచీన తెగలలో ఒకటైన కోచ్-రాజ్‌బోంగ్షీలు దశాబ్దాలుగా ఎస్‌టి హోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివాసీలు, అహోంలు, చుటియాలు, మటాక్స్, మారన్‌లు మిగిలిన తెగలు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ సైకియాకు శనివారం వినతిపత్రాన్ని సమర్పించామని మంచా ప్రతినిధి ఒకరు తెలిపారు. 2025 ఏప్రిల్ 30 నాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని బిజెపికి అల్టిమేటం జారీ చేసినట్లు తెలిపారు. గతంలో మాదిరిగా 2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఎన్నికల హామీల పేరుతో తమను మోసం చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. మంచా అనేది కోచ్-రాజ్‌బోంగ్షీ తెగకు చెందిన 12 సంస్థలతో కూడిన ప్రధాన సంస్థ. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్‌టి హోదా కోసం డిమాండ్ చేస్తున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపి ఆరు తెగలకు ఎస్‌టి హోదాను కల్పించినప్పటికీ.. తమ తెగను పక్కన పెట్టినట్లు ఆ ప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కెనడా నూతన ప్రధానిగా మార్క్ కార్నీ

- భారత్‌తో సంబంధాలు పునరుద్ధణకు పెద్దపీట

**న్యూఢిల్లీ,మార్చి10( వెలుతురు):**
కెనడా లిబరల్ పార్టీ దేశ తదుపరి ప్రధానమంత్రిగా మార్క్ కార్నీని అత్యధిక మెజారిటీతో ఎన్నుకుంది. జస్టిన్ ట్రూడో స్థానంలో మార్క్ కార్నీని ఎన్నుకున్నారు. తుది లెక్కల ప్రకారం, లిబరల్ పార్టీ నాయకత్వ ఓట్లలో పోలైన బ్యాలెట్లలో కార్నీ 85.9శాతంసాధించి గెలిచారు. జస్టిన్ ట్రూడో స్థానంలో కార్నీ బాధ్యతలు స్వీకరించి, కొంత కాలం మాత్రమే ఆ పదవిలో ఉంటాడు. ఎందుకంటే కెనడాలో అక్టోబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాలి. విజయోత్సవ సభలో కార్నీ మాట్లాడుతూ ట్రంప్ నేతృత్వంలోని యునైటెడ్ స్టేట్స్(యుఎస్) కెనడాను నియంత్రణ సాధించేందుకు ప్రయత్నిస్తోందని హెచ్చరించారు. ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. యుఎస్ కెనడా వనరులను, నీటిని, భూమిని, దేశాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కెనడియన్ కార్మికులు, కుటుంబాలు, వ్యాపారాలపై ట్రంప్ దాడి చేస్తున్నారని మండిపడ్డారు. మార్క్ కార్నీ భారత్-కెనడా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి



పునరుద్ధరిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆవిధంగా కృషి చేయడానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. న్యూదిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. భారత్‌పై తన వైఖరిని ఇదివరకే ఓ ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంచేసిన విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలు ఆయనకు భారత్‌పై ఉన్న సానుకూల ధోరణిని వ్యక్తపరుస్తున్నాయి. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ( నిరుడు తమ పార్లమెంటులో మాట్లాడుతూ.. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు రాజేశాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. అనంతరం ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను తిప్పి పంపివేశాయి. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈనేపథ్యంలో కెనడాకు నూతన ప్రధానిగా అధికార లిబరల్ పార్టీ నేత మార్క్ కార్నీ ఎన్నికవ్వడం.. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# జట్టు గెలుపు కోసం ఎత్తులు వేయడంలో దిట్ట

- రోహిత్ శర్మ అరుదైనా నాయకుడు
- విజయాల కోసం సొంత రికార్డులకు దూరం

**న్యూఢిల్లీ,మార్చి10( వెలుతురు):**
రోహిత్ శర్మ కెప్టెన్సీలో అత్యధిక విజయాలు సాధించిన ఘనత ఉంది. 2023లో ప్రపంచకప్ కూడా చేతిదాకా వచ్చి పోయింది. అదొక్కటే రోహిత్ కెప్టెన్సీలో జరిగిన పొరపాటుగా చూడాలి. దాదాపు ఆడిన ప్రతి మ్యాచ్‌లో పట్టుదలగా ఆడి జట్టును గెలిపించడంలో రోహిత్ దిట్ట. ధోనీ తరవాత అత్యధిక సక్సెస్ రేట్ అతనిదే. కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ ఘనతలు పరిశీలిస్తే... ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, 2023 వన్డే ప్రపంచకప్ రన్నరప్ వంటివి ప్రధానంగా చెప్పుకోవాలి. టీమ్ ఇండియాకు నాయకత్వం వహించిన 55 మ్యాచ్‌ల్లో 41 గెలిచాడు. రోహిత్ విజయాల శాతం 75.92. సక్సెస్ రేటులో కోహ్లీ, ధోనీ కంటే ముందున్నాడు. ఒకే సైకిల్‌లో ఆసియాకప్ , టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు. కెరీర్‌లో ఏ బ్యాటర్‌కు సాధ్యం కానివిధంగా మూడు వన్డే డబుల్ సెంచరీలు చేసిన రోహిత్ కెప్టెన్‌గా పూర్తిగా జట్టుకు అంకితమయ్యాడు. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో అతడు గణాంకాలను పట్టించుకోకుండా విజయం కోసమే ఆడటం మొదలుపెట్టాడు. ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేసి.. ప్రత్యర్థి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం అతడి నైజం. ముఖ్యంగా 2023 వన్డే ప్రపంచకప్‌లో అతడు ఆడిన 11 మ్యాచ్‌ల్లో ఐదుసార్లు 40ల్లో వికెట్ సమర్పించుకొన్నాడు. అయినా.. ఒక శతకం, రెండు అర్ధశతకాలు వచ్చాయంటే ఏ స్థాయిలో ఆడాడో అర్థం చేసుకోవచ్చు. ఆ టోర్నీలో ఏకంగా 597 పరుగులు చేశాడు. ఈ ఛాంపియన్స్ ట్రోఫ్గీ ÷నైల్స్‌లో తన వైఖరికి పూర్తి విరుద్ధంగా 83 బంతుల్లో 76 పరుగులు చేశాడు. ఓపిగ్గా పిచ్‌పై ఎక్కువ సేపు ఉండేందుకు యత్నించాడు. ఇక తాను ఫామ్‌లో లేనని.. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో సిడ్నీ టెస్ట్ నుంచి స్వచ్ఛందంగా వైదొలగి బెంచ్‌పై కూర్చోవడం రోహిత్‌కే చెల్లింది. అదే హిట్‌మ్యాన్ దుబాయ్‌లో జరిగిన ఫైనల్స్‌లో నిలబడి విజయం అందించాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్.. టీ20 వరల్డ్‌కప్.. ఛాంపియన్స్ ట్రోఫీ.. మూడు మెగా టోర్నీల్లో కలిపి భారత్‌కు ఒక్కటే ఓటమి..! వరుసగా మూడుసార్లు ÷నైల్స్‌కు చేర్చడమే కాదు.. అందులో రెండుసార్లు జట్టుకు టైటిల్స్‌ను అందించడం అంటే సామాన్యం కాదు. భారత క్రికెట్ కెప్టెన్సీలో సరికొత్త ప్రమాణాలను రోహిత్ పరిచయం చేశాడు. రోహిత్ శర్మ నాయకత్వంలో వ్యూహాల విషయంలో భారత జట్టు మిగిలిన



టీమ్‌లకు అందనంత దూరంలో ఉంది. మైదానంలో ఏం చేయాలి.. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరి పాత్ర ఏమిటీ అనే దానిపై సభ్యులకు క్లారిటీ ఉంటుంది. ప్రస్తుత జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో అక్షర్‌ను పైకి తేవడం.. రాహుల్‌ను ఫినిషర్‌గా దింపడం వంటివి దీనిలో భాగమే. వ్యక్తిగత గణాంకాలకు దూరంగా ఉంటూ విజయాలను అందించే విషయంలో మిగిలిన ఆటగాళ్లకు రోహిత్ ఆదర్శంగా నిలిచాడు. ఆ తర్వాత నుంచే టీమ్ ఇండియాలో 'సెల్ఫ్‌లెస్' ప్లే వైఖరి మెరుగుపడింది. ఈ సిరీస్‌లో శ్రేయస్, కేఎల్ రాహుల్, అక్షర్, హార్దిక్ బ్యాటింగ్‌ల్లో ఇది స్పష్టంగా కనిపించింది. జట్టులో ఫిట్‌నెస్‌పై ఆసక్తిని మాజీ కెప్టెన్ కోహ్లీ పెంచాడు. అలానే సెల్ఫ్‌లెస్' ఆటను రోహిత్ ముందుకు తీసుకెళ్లాడు. రోహిత్ తన సహచరులను సంపూర్ణంగా నమ్ముతాడు. వారిపై వచ్చే విమర్శలు పట్టించుకోడు. దీనికితోడు వారు ఫామ్ విషయంలో ఇబ్బందుల్లో ఉంటే తగినన్ని అవకాశాలు ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసం నింపుతాడు. ముఖ్యంగా గిల్ వంటి యువ ఆటగాడు ఫామ్‌లేమితో ఇబ్బందిపడుతున్నా.. అతడి స్థానాన్ని మార్చలేదు. షమీ వంటి సీనియర్ గాయం నుంచి కోలుకొని బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ ఆడేందుకు జట్టులోకి రావాలని యత్నించినా.. రోహిత్ అంగీకరించలేదు. అతడు పూర్తిగా కోలుకోకుండా వచ్చి గాయం తిరగబెట్టడం తనకు ఇష్టం లేదని నిర్మొహమాటంగా చెప్పాడు. ఫలితంగా షమీ పూర్తిగా కోలుకొని ఛాంపియన్స్ ట్రోఫీ ఆడి విజేతగా నిలవగలిగాడు.

రోహిత్ గంటలకొద్దీ ప్రత్యర్థి ఆటగాళ్ల వీడియోలు చూస్తూ గడుపుతాడు. వారి లోపాలు.. బలహీనతల ఆధారంగా తన వ్యూహరచనకు పదును పెట్టుకొంటాడు. కాకపోతే.. తాను చూసింది.. మనసులో అనుకొంది మొత్తం చెప్పి బౌలర్లను గందరగోళానికి గురిచేయకుండా సూటిగా సుత్తి లేకుండా చెప్పడం రోహిత్ ప్రత్యేకత. రోహిత్ మైదానంలో ఒత్తిడిని కనిపించనీయడు. జట్టు ఓటమి అంచున ఉన్నా.. గెలుపునకు చివరివరకు ప్రయత్నించడం అతడి స్టైల్. 2018 ఆసియాకప్ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై చివరి బంతికి జట్టు విజయం సాధించింది. ఇక టీ20 ప్రపంచకప్గ్ ÷నైల్ మ్యాచ్ దీనికి ఉదాహరణ. స్టబ్స్, మిల్లర్, క్లాసన్ నిలకడగా దక్షిణాఫ్రికాను విజయం వైపు నడిపిస్తున్న వేళ హార్దిక్‌ను రంగంలోకి దించి ఫలితం రాబట్టాడు. 15వ ఓవర్ తర్వాత నుంచి మ్యాచ్‌పై పట్టుబిగించి దక్షిణాఫ్రికాను కుప్పకూల్చాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో రచిన్-యంగ్ జోడీ బలపడుతున్నవేళ పరిస్థితి చేజారక ముందే.. మిస్టరీ స్పిన్నర్ వరుణ్‌ను రంగంలోకి దించి ఫలితాన్ని రాబట్టాడు. మ్యాచ్ మొత్తంలో స్పిన్నర్లతోనే 38 ఓవర్లు వేయించాడు. ఫలితంగా న్యూజిలాండ్ ఇన్నింగ్స్ చాలా మందకొడిగా సాగింది. ఇలా వ్యూహాలు పన్నుతూ జట్టుకు విజయాలు అందించడంలో రోహిత్ మేటి అని చెప్పక తప్పదు.

## ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు
# సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష

**నల్గొండ,మార్చి10( వెలుతురు):**
రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార




శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు.



హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

# పార్టీ విధేయతలకు పెద్దపీట

- సోము వీర్రాజుకు బిజెపి ఛాన్స్
- ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక చేసిన పార్టీ



**అమరావతి,మార్చి10( వెలుతురు):**
పార్టీ విధేయత, క్రమశిక్షణకు బిజెపి పెద్దపీట వేసింది. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా సోమువీర్రాజు పేరు ఖరారైంది. ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీజేపీ తరపున సోము వీర్రాజు పేరును అధిష్టానం ఖరారు చేసింది. గతంలో కూడా సోమువీర్రాజు ఎమ్మెల్సీగా పనిచేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా ఆయన పనిచేశారు. పొత్తులో భాగంగా ఇప్పటికే ఒక ఎమ్మెల్సీ అభ్యర్థి స్థానాన్ని బీజేపీకి కేటాయించారు. నామినేషన్లకు చివరి రోజు కావడంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమువీర్రాజు పేరును ఖరారు చేసినట్లు బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజుకు ఢిల్లీ నుంచి సమాచారం అందించారు. గతంలో 2014 నుంచి 2019 మధ్య కాలంలో సోమువీర్రాజు ఎమ్మెల్సీగా పనిచేశారు. ఆ తరువాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. ఆయన తరువాత దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. అయితే బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చివరి నిమిషం వరకు బీజేపీ సీనియర్ నేత పాకాల సత్యనారాయణ, సోమువీర్రాజు విషయంలో పార్టీ హైకమాండ్ కాస్త తర్జనభర్జనకు గురైనప్పటికీ చివరకు సోమువీర్రాజు పేరునే ఖరారు చేసింది అధిష్టానం. సోము వీర్రాజు గోదావరి జిల్లాకు చెందిన బిసి నేత కావడంతో పాటు, పార్టీకి విధేయంగా ఉంటూ వస్తున్నారు.

# వెలుతురు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...



కూకట్ పల్లి మార్చి 10 వెలుతురు:



వెలుతురు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత రామకృష్ణ గౌడ్, రామకృష్ణ వీధి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనం పల్లి పురెందర్ రెడ్డి లు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో వెలుతురు పత్రిక చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. ప్రజలు బాగుపడాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. వారిని చైతన్యవంతం చేస్తూ, ప్రజల మన్నలను పొందుతూ నిరంతరాయంగా ముందుకు సాగడం అభినందనీయమన్నారు. పత్రిక రంగంలో తనదైన ముద్రను చాటుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, కాలనీవాసులు టైగర్ పురుషోత్తం, రాఘవేంద్ర, గోపాలకృష్ణ, రవి, నాయి రెడ్డి, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల్లో అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే...

## - బీసీ నాయకులు...



కూకట్ పల్లి మార్చి 10 వెలుతురు:

సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, గొప్ప సంస్కర్త సావిత్రిబాయి పూలే' అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ అన్నారు. భారత దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం కూకట్ పల్లి మూసాపేట్ లోని తూము వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో తెల్ల హరికృష్ణ, సంతోష్, అవినాష్, టింకు పైల్వాన్, శ్రీకాంత్, లక్ష్మీ నారాయణ, సాయి, ప్రసాద్ లు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ సావిత్రిబాయి నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, ఆనాటి సమాజంలోనే మహిళలు చదువుకోవాలని ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు, స్త్రీ సాధికారత కోసం విశేషంగా కృషి చేసిన సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.

# తుర్కయాంజల్ విశాలాంధ్ర విలేఖరి శ్రీను మృతి



వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 10: రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి చెందిన విశాలాంధ్ర పత్రిక రిపోర్టర్ శీను అకాల మరణం చాలా బాధాకరమని పలు పత్రికల రిపోర్టర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, అలాగే ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

# హయత్నగర్ నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్' కార్యక్రమం

హయత్నగర్ వెలుతురు మార్చి 10:



హయత్నగర్ డివిజను సూర్యనగర్ కాలనీలో నారాయణ పాఠశాలలో శనివారము ప్రీ. ప్రైమరీ చిన్నారులకు 36 50 (Student Led conference) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సృజనాత్మకతను ఇటు వంటి కార్యక్రమాల్లో చిన్న వయసులోనే భాగస్వాములై కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ జి.ఎం గోపాల్ రెడ్డి, ఎ. జి.యం . రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ లావణ్యరెడ్డి, ఎ. (ఏడి ) చంద్రశేఖర్, ప్రీ-ప్రైమరి ఆర్. అండ్. డి కో- ఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, తల్లిదండ్రులు తదితర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో

# 128 వ వర్ధంతికి ఘన నివాళులు



హైదరాబాద్ వెలుతురు మార్చి 10: చదువుల తల్లి సావిత్రి భాయి నిరక్షరాస్యతతో బడుగు బలహీన వర్గాల బిడ్డలు అన్యాయానికి గురై,బానిసలుగా బ్రతుకుతున్న తరుణం లో ఆ పేద బిడ్డలకు విద్యను అందించాలని గొప్ప మానవతా దృక్పథం తో గొప్ప మనసున్న దంపతులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పులేలు గొప్ప సంఘ సంస్కర్తలు అని కొనియాడుతూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యం లో క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పులే వర్ధంతి కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ CPED, E,E రిటైర్డు ఇంజనీర్ రామారావు గారు,ఉస్మానియా యూనిర్సిటీ జేఏసీ నాయకుడు పాలడుగు శ్రీనివాస్ , Tbcss రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని భిక్షపతి గౌడ్ , రవి ఫెయిల్మాన్,అభిషేక్ రెడ్డి,మధు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట లో నకిలీ డీఎస్పీ అరెస్ట్

## - ఎస్పీ నరసింహ



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 10: ఉద్యోగాలు ఇప్పిస్థానని అమయాక యువతి యువకుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డీఎస్పీ ని సోమవారం నాడు అరెస్టు చేసిన సూర్య పేట్ పోలీసులు కథనం ఇది ,బి, శ్రీనివాస్ రావు అనే వ్యక్తి ని అరెస్ట్ చేసి 18 లక్షల నగదు, ఒక కారు, పోలీస్ యూనిఫాం, 2 డమ్మీ మ్యాన్ ప్యాక్ లు స్వాధీనం చేసుకున్నారు,జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కేసు వివరాలను సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ ( ఐపీఎస్) వెల్లడించారు,శ్రీ గ్రాండ్ హొటల్ లో ఒకవ్యక్తిఅనుమానాస్పదం గా ఉన్నాడు అనే హొటల్ యాజమాన్యం ఇచ్చిన సమాచారం పై వెంటనే శ్రీ గ్రాండ్ హొటల్ కి వెళ్ళి అక్కడ ఉన్న వ్యక్తిని అదుపు లోకి తీసుకొని బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అతనిని విచారించగా అతని పేరు బతుల శ్రీనివాస్ రావు ( 35 )ఆయన స్వస్థలం మట్టపల్లి గ్రామం, మటంపల్లి మండలంగా పేర్కొంటూ తనను తాను డీఎస్పీగా పరిచయం చేసుకొని అమాయకమైన నిరుద్యోగులకు పోలీస్ డిపార్ట్మెంట్ లో, సివిల్ సప్లయ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద డబ్బులు తీసుకొని జల్సాలకు ఖర్చు పెట్టుకుంటాడు , గతంలో ఇతని పై మటంపల్లి, రాజముంద్రి 2 టౌన్, నర్సరావపేట రూరల్, త్రిపురాంతకం, మెడికొండూర్ మరియు మార్కాపురం లలో 2022 ఇదే విధంగా మోసం చేయడం తో కేసులు అయినవి జైల్ కి వెళ్ళి బెయిలు పై వచ్చి సెప్టెంబర్ -2024 నుండి మరలా కొంత మందిని ఆటో డ్రైవరు ల ద్వారా, మంగలి షాపుల ద్వారా కొంత మంది డిఎస్పీ గా పరిచయం చేసుకుంటాడు. అదే విధంగా కోదాడ లో ఒక అమ్మాయికి ఎస్ ఐ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద రూ. 36,00,000/- (ముప్పై ఆరు లక్షలు), ఏపీ లోని మార్టూరు కి చెందిన వ్యక్తి వద్ద కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తానని అతని వద్ద కొంత మరియు గురజాల కి చెందిన వ్యక్తి వద్ద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు లు తీసుకొని తన జల్సాలకు ఖర్చు చేసుకోగా కోదాడ కి చెందిన అమ్మాయి ఎస్ ఐ ఉద్యోగం కోసం ఇచ్చిన డబ్బులలో మిగిలిన డబ్బులు రూ. 18,00,000/- ( పద్దెనిమిది లక్షలు )అతని వద్ద నుండి రికవరీ చేసి అతనిని రిమాండ్ కి పంపబడును. ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ కనబరిచిన P.V.Raghavulu, Inspector of Police, సూర్యాపేట్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సైదులు , , క్రైమ్ టీమ్ విద్యా సాగర్ , కృష్ణా , కరుణాకర్, సైదులు and మధు లను సూర్యాపేట జిల్లా SP అభినందిచ్చినారు.

# విద్యతోనే స్త్రీకి విముక్తి అని చాటి చెప్పిన గొప్ప మాతృమూర్తి సావిత్రి భాయి పూలే.

## - జాజుల లింగంగౌడ్




హైదరాబాద్ వెలుతురు మార్చి 10: విద్యకు నోచుకోని అంటరాని మహిళలకు దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మహిళల కు విద్యను అందజేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.సావిత్రి బాయి పూలే వర్ధంతి 128వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.పూలే దంపతులు సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత, సతీసహగమనం లాంటి సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి కృషి చేశారని పేర్కొన్నారు.నేడు మహిళలకు ఆకాశంలో సగం,అవకాశాలలో సగం అని అడిగే చైతన్యం వచ్చిందంటే ఆనాడు సావిత్రి బాయి పూలే చేసిన వీరోచిత పోరాటం,కృషి ఫలితమే అన్నారు.పూలే దంపతులు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరవ లేనివని పేర్కొన్నారు.వారిని సమాజం మొత్తం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ముగ్గురిని నియమించడం బీసీల విజయం

## - జాజుల లింగంగౌడ్



హైదరాబాద్ వెలుతురు మార్చి 10: ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నుంచి విజయశాంతి,సిపిఐ పార్టీ నుంచి నెల్లికంటి సత్యం,బిఆర్ఎస్ పార్టీ నుంచి దాసోజ్ శ్రవణ్ లను నియమించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం ప్రకటిస్తు ఆయా పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇది బీసీల విజయంగా లింగంగౌడ్ అభివర్ణించారు. బీసీలల్లో వచ్చిన చైతన్యం, ఐక్యత వల్లనే అన్ని పార్టీలు బీసీలకు సముచిత గౌరవం ఇచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

# అన్ని పార్టీలు బడుగులకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించడం హర్షనీయం

- బీసీ ఆకాంక్షలను రాజకీయ పార్టీలు ఇప్పటికైనా గుర్తించడం అభినందనీయం
- బిసి ఉద్యమా ఉధృత్తోనే ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం పాటించారు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ వెలుతురు మార్చి 10: తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు బీసీలలో వస్తున్న రాజకీయ చైతన్య పసిగట్టే అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎంపికలు సామాజిక న్యాయం పాటించాలని ఇది అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులదరణ ఉద్యమం మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు ఓటు బ్యాంకుతో సంఘటితం కావడం అగ్రకుల రాజకీయాధిపతి ఆధ్వర్యంలో నిరంతరం బీసీలు ఉద్యమిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ మూడు ఎమ్మెల్సీలను ఎస్సీ ఎస్టీ బీసీలకు అలాగే టిఆర్ఎస్ పార్టీ బీసీలకు మరియు సిపిఐ పార్టీ కూడా బీసీలకు అవకాశం ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు తెలంగాణ చరిత్రలో మొదటిసారి అగ్రకుల అభ్యర్థులు లేకుండా అన్ని పార్టీలు పోటీపడి బడుగులకు అవకాశం కల్పించడం శుభపరిణామని ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలు 100% సామాజిక న్యాయం పాటించడం ఆహ్వానిస్తున్నామని ఆయన అన్నారు రేపటి భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అలాగే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కూడా జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి టికెట్లు ఇస్తేనే భవిష్యత్తులో రాజకీయ పార్టీలు మనగల సాధిస్తాయని లేకుంటే బీసీలను విస్మరిస్తే ఫలితాలు తారుమారు కానున్నాయని ఆయన తెలిపారు అన్ని పార్టీల నుండి ఎంపిక కాబడ్డ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ శు భాకాంక్షలు తెలిపారు

# నత్త నడక రక్షణ కవచం పంపిణీ

## ప్రమాదానికి గురైన గీత కార్మికులను సుప్రజ హాస్పిటల్ లో పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం

- వృత్తి చేసే వారందరికీ వెంటనే రక్షణ కవచం ఇవ్వాలి : కేజీకేఎస్ డిమాండ్




హైదరాబాద్ వెలుతురు మార్చి 10: కల్లుగీత కార్మికుల ప్రమాద నివారణకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయదలచిన కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇచ్చి ప్రమాదాలు నివారించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. సోమవారం రోజున హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో ప్రమాదానికి గురై వైద్యం చేసుకుంటున్న జనగామ జిల్లాకు చెందిన బాల్నే శ్రీనివాస్ చిట కోడూరు గ్రామం, గోడిశాల శ్రీనివాస్ పెద్ద మడ్డూరు గ్రామం, తీగల పరశురాములు గొల్లపల్లి గ్రామానికి చెందిన ముగ్గురిని రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు బోలగాని జయ రాములు, %జ%. వెంకట నరసయ్య, భాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి చౌగాని సీతారాములు, బోయపల్లి సుధాకర్ , పరిదుల భాస్కర్ లు పరామర్శించడం జరిగింది. వీరికి రక్షణ కవచం ఇచ్చి ఉంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవింద్ అనే గీత కార్మికుడు రక్షణ కవచం వాడడం వల్ల చెట్టు పైనుండి జారినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇప్పుడు వృత్తి సీజన్ అయినందున చాలామంది తాటి చెట్టు పైనుండి జారి పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఈ స్కీం ప్రారంభించి 9 నెలలు అవుతుంది. కానీ పంపిణీ నత్త నడక నడుస్తుంది. ఇప్పటివరకు 18 వేల మందికి మాత్రమే ఇచ్చారు. ఇంకా 2 లక్షల మందికి పైగా ఇవ్వాల్సి ఉంది. దీనికి తగిన బడ్జెట్ లేకపోవడంతో పంపిణీ మరియు ట్రైనింగ్ నిలిచిపోయాయి. సంబంధిత బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారు చొరవచేసి తగిన బడ్జెట్ కేటాయించి వెంటనే అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 360 మంది చెట్టుపై నుండి జారిపడ్డారు. 42 మంది చనిపోయారు. అందరికీ ఇవ్వకపోతే వారి ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియో ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రే ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతాం. గత మూడు సంవత్సరాల నుండి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన వారికి సుప్రజా హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ గారికి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలియజేసింది. ఈ కాలంలో.66 మందికి ఉచితంగా వైద్యం అందించారు. వారి సేవలు ఇదే విధంగా ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగింది. వారు మాట్లాడుతూ యాదగిరిగుట్టలో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సభలో ఇచ్చిన మాట ప్రకారం ప్రమాదం జరిగిన కల్లుగీత కార్మికులకు ఉచితంగా వైద్య సేవలందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధి



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, మార్చి 10:**
అబ్దుల్లా పూర్ మెట్ మండల పరిధిలోని గండి చెరువు గ్రామంలో సిసి రోడ్లు ఊళ్లో నుండి స్మశాన వాటిక రోడ్ వరకు 25 లక్షలు , రంగనాయక స్వామి టెంపుల్ రోడ్డు 22 లక్షలు తో ప్రారంభోత్సవం మరియు నూతన రేషన్ కార్డ్స్ పంపిణీ ఉపాధి హామీ పథకం ను ప్రారంభం చేసిన ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కా సంజీవరెడ్డి , గడ్డి అన్నారం వ్యవసామార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ ,స్పెషల్ ఆఫీసర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి,సొసైటీ బ్యాంక్ డైరెక్టర్జక్కకృష్ణారెడ్డి ,టెంపుల్ కమిటీ చైర్మన్ జక్క రవీందర్ రెడ్డి ఏఈ సూర్య తేజ పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నఏపీ సుధాకర్ ,టి ఏ పద్మ. ఉపసర్పంచులు ,శేఖర్ రెడ్డి సత్యనారాయణ గౌడ్ సీనియర్ నాయకులు కొండల్ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్స్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్ ,శ్రీశైలం ,అశోక్ గౌడ్ ,సంతోష ,సుధాకర్ ,లలిత కిషన్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,రాము రాజు ,లలిత , భార్గవి మరియు కార్యక్రమంలో ధర్మారెడ్డి ఆలయ పూజారి రమేష్ పంతులు కాంట్రాక్టర్ వెంకట్ రెడ్డి కారోబార్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు కోసం కమిషనర్ కు వినతి పత్రం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 10:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు డివిజన్లోని వివిధ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణ నిధుల కోసం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ను వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా కార్పొరేటర్ హయత్ నగర్ డివిజన్ నగర్ శివారు లో ఉండడం వల్ల కాలక్రమమైన నిత్యం అనేకమైన నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, శివారు కాలనీలో ప్రజలు కనీస మౌనిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇవ్వాలని వారు కమిషనర్ గానికి విజ్ఞప్తి చేయడం జరిగింది, కార్పొరేటర్ తో పాటు ఆర్టిసీ మజ్దూర్ కాలనీ అధ్యక్షులు బీజేపీ సీనియర్ నాయకులు సూర్య నాయక్ తదితరులు కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు,.

## కామారెడ్డి ఎస్పీగా రాజేష్‌చంద్ర బాధ్యతల స్వీకరణ

**కామారెడ్డి,మార్చి10( వెలుతురు):**
కామారెడ్డి జిల్లా ఎస్పీగా యం రాజేష్ చంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2015 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాజేశ్ చంద్ర ప్రస్తుతం ఎస్పీగా వ్యవహరిస్తున్న సింధు శర్మ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారిస్తామని నూతన ఎస్పీ వెల్లడించారు. ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## హిమాయత్ నగర్‌లో ఘనంగా దినోత్సవం








**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:**
మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లో మెల్కోటే పార్క్ లో జరిగిన కార్యక్రమంలో డివిజన్ నుంచి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని వార ఒక ప్రతిభను చూపించారు ఈ కార్యక్రమంలో సెల్ఫ్ డిఫెన్స్, నిద్ర డాన్స్ మరియు ఇతర కార్యక్రమాలు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బీసీ కమిషన్ సభ్యులైన బాల లక్ష్మి డాక్టర్ నైనా జైస్వాల్ అర్ధ జాతీయ టేబుల్ టెన్నిస్ ప్లేయర్, ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ డి సి సి మహిళా ప్రెసిడెంట్ ఖైరతాబాద్ మరియు ఇంద్రా శోభన్ సీనియర్ పొలిటికల్ లీడర్ పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో నీరందక ఎండిన పంటలు

- దేవావాదుల నీటిని విడుదల చేయకుండా తాత్సారం
- చెరువులు నింపి నీరివ్వడంలో రేవంత్ సర్కార్ విఫలం
- మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు



**జనగామ,మార్చి10( వెలుతురు):**
ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. నీరందక ఎండిన పంటలకు ఎకరాకు 20వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కేసీఆర్, హరీశ్‌రావు సంతోషపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎండలు కొట్టాయని.. కానీ ఆనాడు పంటలు ఎందుకు ఎండలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ రోజే ఎందుకు ఎండిపోతున్నా యని నిలదీశారు. కేసీఆర్ పాలనలో మండుటెండల్లో కూడా వాగులు, వంకలు, చెరువుల్లో నీళ్లు ఉండేవని.. ఒక్క ఎకరం కూడా ఎండకుండా పండిందని గుర్తుచేశారు. పాలన చేతగాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని విమర్శించారు. దేవాదుల ఓ అండ్ ఎం కాంట్రాక్టర్‌కు రూ.7వేల కోట్ల బిల్లులు చెల్లించక పోవడం వల్ల 33 రోజులపాటు పంపుల మోటర్లు ఆన్ చేయలేదని హరీశ్‌రావు తెలిపారు. 33 రోజులు దేవాదుల పంపుల మోటార్లు ఆన్ చేసి ఉంటే రిజర్వాయర్లు నిండేవని.. పొలాలకు నీళ్లు వచ్చేవని తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పును ప్రకృతి మీద మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు ఇవ్వద్దని మోటార్లకు అడ్డంగా హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు నిల్చున్నారా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఫైనాన్స్‌లో బిల్లులు ఇవ్వాలంటే 20 శాతం కమిషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో భూములకు క్లియరెన్స్ ఇవ్వాలంటే 20 శాతం కమిషన్, మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లకు, గేటెడ్ కమ్యూనిటీలకు పర్మిషన్ ఇవ్వాలంటే 20 శాతం కమిషన్ అని ఇవ్వాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే వరంగల్ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఈసారి ప్రకృతి కనికరించిందని.. పోయినసారి కంటే సమృద్ధిగా వర్షాలు కురిశాయని పేర్కొన్నారు. వేలాది టీఎంసీల నీళ్లు గోదావరిలో కలిశాయని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చుక్క చుక్కను ఒడిసిపట్టాడని.. రేవంత్ రెడ్డి ఏమో నీళ్లను వృథాగా వదిలిపెడుతున్నాడని విమర్శించారు. గోదావరిలో ప్రవాహం ప్రారంభమైందని తెలివగానే మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపి ఉండాల్సిందని హరీశ్‌రావు అన్నారు. సకాలంలో ఓ అండ్ ఎం పనులు పూర్తిచేసుకుని ఎండాకాలం కోసం నీళ్లు సిద్ధం చేసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వంతో పోరాటం చేసి ఇరిగేషన్ మంత్రి, ఇరిగేషన్ సెక్రటరీ చుట్టూ తిరిగి వెంటపడి 30 రోజులకి ఏడు కోట్ల రూపాయలు విడుదల చేయించుకొని మోటర్లు రిపేర్ చేయించారని తెలిపారు. 33 రోజులు మోటర్లు బాగు చేసి భీమఘన్‌పూర్ నింపుకొని, చలి వాగు నింపుకొని, ధర్మసాగర్ నింపుకొని, గడ్డి రామారం నింపుకొని, బొమ్మకూరు నింపుకొని, తపాస్పల్లి దాకా నీళ్లు తెచ్చుకునే వాళ్లమని అన్నారు. ఇప్పుడు మోటార్ ఆన్ చేసినా నీళ్లు అందని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వరంగల్ జిల్లాలోనే లక్ష ఎకరాలు ఎండిపోతున్నాయి అంటే.. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, రేవంత్ రెడ్డి చేతకానితనం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. కృష్ణానదిలో రేవంత్ రెడ్డి గురువు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నీళ్లు దోచుకుంటుంటే కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనంగా ఉన్నారని.. ముఖ్యమంత్రి మాట్లాడలేదని మండిపడ్డారు. ప్రజాభవన్‌కు చంద్రబాబు నాయుడిని పిలిచి ఆయన అడుగులకు మడుగులు ఒత్తింది రేవంత్ రెడ్డి అని విమర్శించారు. చంద్రబాబును ప్రశ్నించే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో కుటుంబసమేతంగా చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చాడని అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నాడు కాబట్టే ఈరోజు నల్లగొండ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో కూడా పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఈరోజు నల్గొండ, మహబూబ్‌నగర్‌లో పంటలు ఎండిపోవడానికి ఆంధ్రప్రదేశ్ అడ్డగోలుగా కృష్ణానది జలాలను దోచుకోవడమే కారణమని తెలిపారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల, మోటార్లు సకాలంలో ఆన్ చేయకపోవడం వల్ల నీళ్లు రావడం లేదని అన్నారు. దేవాదుల ఫేజ్ 3 కూడా పూర్తయిందని.. ఫేజ్ 3 మోటార్ ఆన్ చేస్తే కూడా ఇంకెక్కువ నీళ్లు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. లక్ష ఎకరాల్లో పంట ఎండిపోతుంటే కాంగ్రెస్ నాయకులకు చీమ కుట్టినట్టయినా లేదా అని నిలదీశారు. వెంటనే దేవాదుల ఫేజ్ 3 మోటార్లను ప్రారంభించి పంట పొలాలకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినవ్, యసంగి రైతుబంధు పడలేదు, రుణమాఫీ కాలేదు, ఎరువుల తిప్పలు పోలేదు, మోటార్లు కాలిపోతున్నాయి. ఇంకా 400 కోట్ల రూపాయల సన్న వడ్ల బోనస్ పెండింగ్ ఉన్నాయి. యాసంగి పంట కోతకొచ్చినా ఇప్పటికీ వానకాలం పంట బోనస్ డబ్బులు ఇంకా రైతులకు పడలేదని మండిపడ్డారు. మీడియా సమావేశంలో పల్లారాజేశ్వర రెడ్డి, మధుసూధనాచారి పాల్గొన్నారు.

## పెదలకు ఇల్లా స్థలాలు ఇవ్వలి

- గ్రామాల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి
- సంస్థాన్ నారాయణపురం సి.పి.ఎం



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చు 10:**
సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిపల్లి గ్రామంలో సి.పి.ఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వావిళ్లపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో నిరుపేదలైనటువంటి వాళ్లకి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పేదలు ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వ భూమిలో పేదలకు పట్టాలు ఇవ్వటం లేదు. ఎన్నికల ముందు వాగ్దానాలు ఇస్తున్నారు తప్ప అట్టి సమస్యను పరిష్కారం చేయడం లేదు . అందుకని వెంటనే పేదలను గుర్తించి ప్రభుత్వ భూమిలో పట్టాల పంపిణీ చేయలి అని అన్నారు. అలాగే వావిళ్లపల్లి లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు పది తండాలు వావిళ్ళపెల్లి గ్రామం కలిపి దాదాపు ప్రజలు 6000 మంది ఉంటారు . ప్రజలంతా గిరిజన తండాలలో బస్సు సౌకర్యాలు లేక వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది . వీరికి ప్రాథమిక హెల్త్ సెంటర్లో అన్ని రకాల మందులు అలాగే ప్రాథమిక టెస్టులు , 24 గంటలు వైద్యం సేవలు ఉండే విధంగా వైద్యులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం సౌకర్యం కల్పించాలి. కాబట్టి వాటి సౌకర్యం ప్రభుత్వం ప్రజల కల్పించాలని డిమాండ్ చేసినారు. వివిధ సమస్యలపై గ్రామపంచాయతీలో వినతీ పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి. మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ, శాఖ కార్యదర్శి కుక్కలు అంజయ్య, పొదిలి నరసింహ, చింతకాయల లింగస్వామి, చింతకాయల సత్తయ్య, ఎంపల్ల మారయ్య , చింతకాయల చిన్న నరసింహ, కోల పుల్లయ్య, జినుకల మహేష్ , పర్సనబోఅంజయ్య, బూడిది సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 10:**
అదిలాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీ పలు వార్డుల్లో జరుగుతున్న రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే పాయల శంకర్ పరిశీలించారు టీచర్స్ కాలనీలో జరుగుతున్న రోడ్డు పనుల నాణ్యత గురించి వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు రోడ్డు పనులు సరిగా జరిగేలా చూసుకోవాలని ఏమైనా ఫిర్యాదులు ఉంటే తనకు నేరుగా తెలియజేయాలని ఆయన అన్నారు రోడ్డు పనులు నాణ్యతగా చేయాలని గుత్తేదారులకు సూచించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- డైరెక్టర్ జయశ్రీ



**వెలుతురు, బేగంపేట్, మార్చి 10:**
మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలని శ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ జయశ్రీ కోరారు, సోమవారం నాడు బేగంపేట్ లోని సెల్టార్ అఫ్ అర్బన్ హోమ్ లేస్ కేంద్రం లో శ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ, లినస్ క్లబ్ స్ఫూర్తి సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరి బొండాల వ్యాపారం చేసే లక్ష్మి తో పాటు మరి కొందరి మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు,మహిళల అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతను ఇవ్వాలన్నారు , నేటి మహిళలు వ్యాపారులు చేసి వారి కుటుంబాలకు ఆర్థికంగా తొడ్పాటు చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సుమారుగా వంద మంది మహిళలకు అన్నదానం కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ రాము. రాజు. మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

**ఆదిలాబాద్,మార్చి10( వెలుతురు):**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బజార్ హత్నూర్ మండలంలోని మోర్కండి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కూతురు లాలిత్య చక్రం 9వ తరగతి చదువుతున్నది. ఆదివారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రపోయింది. ఉదయం విద్యార్థులంతా నిద్రలేచినప్పటికీ ఆమె.. మేల్కొనకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో విగతజీవిగా మారిన లాలిత్యను చూసిన ఉపాధ్యాయులు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ భీమేష్ వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోథ్ దవాఖానకు తరలించారు. కాగా, లాలిత్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అయితే అనారోగ్యంపై పాఠశాల సిబ్బంది తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.


## అత్తాపూర్ ప్రభుత్వ పారశాల అభివృద్ధి కి కృషి చేస్తా

- బీజేపీ నేత బొక్కా బాల్ రెడ్డి



**వెలుతురు, హైదరాబాద్, మార్చి 10 :**
జిల్లా పరిషత్ హైస్కూల్ అత్తాపూర్ రాజేందర్ నగర్ లో పూర్వ విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు సహకారంతో మంచినీళ్ళ బోరు వేయించిన మోటర్ ఏర్పాటు చేయడం జరిగింది. బీజేపీ రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ పదో తరగతి వరకు చదువుకున్నందుకు పూర్వ విద్యార్థి కావడంతో స్కూల్ అభివృద్ధికి ఆయన తన వంతు సహాయం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని బాల్ రెడ్డి తెలిపారు, అలాగే గవర్నమెంట్ స్కూల్ అత్తాపూర్ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఇంకా మనం చదువుకున్న స్కూల్లో అనేకమంది పేదవాళ్లు చదువుకుంటున్నారు వాళ్లకు అనేక వసతులు సమకూర్చాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాట్లుగా ఆయన పేర్కొన్నారు,ఇక్కడ స్కూల్లో చదివిన వాళ్లు ఎంతోమంది మంచి జాబులల్లో మంచిగా ఉన్నంత స్థాయిలో ఉన్నారు మీరందరూ మీకు తోచినంత సహాయం చేసి ఈ గవర్నమెంట్ స్కూల్ ఏ కాదు మీ మీ ఊర్లలో ఎక్కడ గాని గవర్నమెంట్ స్కూల్లో క్లాస్ రూములు,






మరుగుదొడ్లు ఫర్నిచర్ గాని ఏవైనా మీరందరూ కలిసి తోచిన సహాయం చేస్తారని కోరుకుంటున్నాననీ బాల్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులుఅత్తాపూర్ గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి మరియు జీవిత రెడ్డి కొమురయ్య విద్యాధికారి రాజేందర్ నగర్ మండల్ శంకర్ రాథోడ్ ప్రిన్సిపల్ శ్రీలత పి ఆర్ టి యు రాజేంద్రనగర్ మండల్ తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ ఉపాధ్యాయురాలు సాయి ప్రసాద్ రావు రజియా బేగం జ్యోతి రోజా రాణి టి డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎండిన వరి పంట పొలాలకు నష్ట పరిహారం అందించాలి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మార్చ్ 10 :**
మండలంలోని అన్ని గ్రామా గ్రామాలలో సాగునీరు లేక వరి పంటలు ఎండిపోతున్నాయి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టి వ్యవసాయం సాగుకు రైతులకు సాగునీరు అందే విధంగా చూడాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ డిమాండ్ చేసి, తక్షణమే సాగునీరు అందించకపోతే ఇప్పుడు ఉన్నటువంటి పంట పొలాలు సగానికి పైగా ఎండిపోయే ప్రమాదం ఉంది కాబట్టి దీని మీద ప్రత్యేక దృష్టి ప్రభుత్వం పెట్టాలని కోరుతున్నాము. ఇప్పుడు ఎండిన పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూడాలని, మేకలు గొర్లు ,బర్లు మేసిన తర్వాత పంటలను చూసిన లాభం ఉండదని కోరుతున్నాను వెంటనే పంట నష్ట నివేదికను ప్రభుత్వానికి అందించి తగు న్యాయాన్ని రైతులకు చేయవలసిందిగా ఆర్డీవో, ఎమ్మార్వో, అగ్రికల్చర్ ఆఫీసర్లకు ఈ పత్రిక సముకంగా తెలియజేస్తున్నాను. ఈ సమావేశంలో కంచర్ల గోవర్ధన్ రెడ్డి, లగోని పాండు, దిండు భాస్కర్, పబ్బు వంశీ, చింతపల్లి వినయ్ రెడ్డి, వికాస్, సన్నీ తదితరులు పాల్గొన్నారు .

# బిజెపి యాదాద్రి జిల్లా అధ్యక్షుని ప్రమాణ స్వీకారోత్సవం శుభాకాంక్షలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 10 :**
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి శ్రీ ఉట్కూరి అశోక్ గౌడ్ గారి ప్రమాణ స్వీకారోత్సవానికి చౌటుప్పల్ బిజెపి నాయకులు హాజరై వారికి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీ దాసోజు భిక్షమాచారి, చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్, మండల రూరల్ మాజీ అధ్యక్షులు చినుకుని మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు మిరియాల రవి, బుడ్డా సురేష్, పర్నిసంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- **తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్**



**రామన్నపేట వెలుతురు మార్చి 10**
పట్టణ కేంద్రానికి చెందిన బొడ్డు చంద్రయ్య రాత్రి మరణించారు. బొడ్డు చంద్రయ్య మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతానం తెలియజేశారు. తనవంతుగా ఆర్థిక సహాయము బొడ్డు చంద్రయ్య కుమార్తె జ్యోతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశం , స్వామి భీంపాక విజయ్, మల్లేశం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# హుగ్గెల్లి బస్తీ దవఖానకు పదిహేను వేలు ఆర్థిక సహాయం

- **సీనియర్ జర్నలిస్ట్ షకిల్ అహ్మద్ అందజేత.**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోగల బస్తీ దవఖానలో చిన్న చిన్న మరమ్మత్తుల కోసం సీనియర్ జర్నలిస్ట్ షకిల్ అహ్మద్ రూ. 15,000 ల నగదును అందజేశారు. ఈ మొత్తాన్ని ఏఎన్ఎం బి. రేణుక కు అందించారు, దవఖానకు రంగులు వేయించడం, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడం కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఆరోగ్య సేవలు మెరుగుపరిచే లక్ష్యంతో తాను సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరెవరైనా ఆర్థిక సహాయం అవసరమైతే తనను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఆశా వర్కర్లు ప్రవీణ, జీనా బాయ్, కాంగ్రెస్ నాయకుడు కిషన్ రాథోడ్, గ్రామస్తులు విటల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి....

**జహీరాబాద్ వెలుతురు మార్చి 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మల్గి గ్రామ బి ఆర్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి



పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాలల్లో విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని తెలిపారు. వర్ధంతి సందర్భంగా వారికి మా ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి, యువ నాయకులు అఖిల్, శాంతు, మహేష్, హనుమంత, జగన్నాథ్ గౌడ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు విధులకు గైర్ హాజరు ఐతే ఉద్యోగం హొంఫట్

- **విధులకు హాజరు కావాలి, నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు.**
- **కేకే 5 గని ఇన్చార్జ్ మేనేజర్ రమేష్.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**
కే.కే 5 గనిలో పనిచేస్తున్న గైర్హాజరు కార్మికులు, విధులకు హాజరు కావాలని, గైర్హాజరవుతూ, నాగాల పేరిట ఉద్యోగాలు



కోల్పోవద్దని, కేకే 5 గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కేకే 5 గని పై, గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు పొందుతున్నారని, కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే, అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందని, కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి గైహాజకు సంబంధించి సర్కులర్ వచ్చిందని తెలిపారు. దీని ప్రకారం భూగర్భ గనిలో పనిచేసే కార్మికులు ప్రతినెల 16 మస్టర్లు, ఉపరి తల కార్మికులు 20 మస్టర్లు చేయాలని పేర్కొన్నారు. గైహాజర్ కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని, తరచూ విధులకు గైర్హాజరు అయి, మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. డిస్మిస్ అయితే కార్మికుల కుటుంబాలు, రోడ్డున పడతాయని కార్మికులు అర్థం చేసుకొని 16 లేదా 20 మస్టర్లు చేయడానికి విధులకు హాజరు కావాలని సూచించారు. అనారోగ్యంతో పాటు, ప్రమాదాల బారిన పడి, గాయాలు మానిన ఒళు ్ళ నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కారణం లేకుండా విధులకు గైహాజరవుతూ, వారి కుటుంబాలకు, సింగరేణి సంస్థకు, భారం కావద్దని విజ్ఞప్తి చేశారు. గైర్ హాజర్ కార్మికులు, విధులకు హాజరయ్యేందుకే ఈ అవగాహన కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, గైర్హాజర్ కార్మికులకు మార్పు వచ్చి, విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారిని రవళి, ఆఫీస్ సూపరిన్ టెండెంట్ బుచ్చయ్య, గైర్ హాజరు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారంకై జరిగే సిపిఎం పాదయాత్ర జయప్రదం చేయండి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 10**
మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కై మండల వ్యాప్తంగా మార్చి 23 నుండి 28 వరకు జరిగే, సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య కోరారు. స్థానిక రామన్నపేట సుభాష్ సెంటర్ లో పాదయాత్ర గోడ పత్రిక ఆవిష్కరించి, అనంతరం యాత్ర బృందం సభ్యులతో మండల కార్యాలయంలో, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా రామన్నపేట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండన్నారు. పాత తాలూకాగా ఉంది వైభవోపేతంగా వెలసిల్లిన రామన్నపేట ఇప్పుడు సమస్యల వలయంలో ఉందన్నారు.రామన్నపేట నియోజకవర్గంను పునరుద్ధరించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి శిదిలావస్థకు చేరి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో సరైన వైద్యం అందడం లేదు.వంద పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలి. ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న ఆదని అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేయాలి. మండలంలో చెరువుల,కుంటలు మూసి కాలుష్య నీటికి బదులుగా గోదావరి జలాలతో నింపాలని అన్నారు.అన్ని గ్రామాల లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ప్రధాన డిమాండ్లతో 24గ్రామాలు,6రోజుల పాటు, 132కి.మీ పాదయాత్ర చేయటం జరుగుతుందన్నారు.గ్రామ గ్రామం తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ముగింపు రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో ఆందోళన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే కలెక్టరేట్ ముందు ఆమరణ దీక్ష చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, పాదయాత్ర బృందం సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు,బొడిగె రజిత, వేముల సైదులు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ శానగొండ రామచంద్రం,మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్,గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు, రషీద్, నీల ఐలయ్య, పులి బిక్షం,కొమ్ము అంజయ్య,మెట్టు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 33 జిల్లాల్లో భారీ రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను ఆవిష్కరించిన శాతవాహన యూనివర్సిటీ విసి ఉమేష్ కుమార్..



**కరీంనగర్ వెలుతురు మార్చి 10:**
ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు , యువ వీరకిశోరాల బలిదాన దినోత్సవం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని నిఫా ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈనెల 16 నుండి 23వ తేదీ వరకు చేపట్టనున్న రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను సోమవారం రోజున శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం, బ్రిటిష్ పాలన కబంధహస్తాల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి ప్రాణాలర్పించి , త్యాగదనులైన ఎందరో మహానుభావులు ఉన్నారని , వారు దేశం కోసం చేసిన త్యాగాలు మరవలేవన్నారు. వారి స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే దేశ సమైక్యత , సమగ్రతను కాపాడుతూ సాంస్కృతి క సాంప్రదాయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. నిఫా అధ్యక్ష, కార్యదర్శులు కే యాదవ రాజు, కోలగని శ్రీనివాస్ లు స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ దేవ్ ల 94వ వర్ధంతినిపురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో , భారతదేశంలో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో మార్చి 16 నుండి 23 వరకు అంతర్జాతీయ రక్తదాన శిబిరాల నిర్వాహనకు ఏర్పాట్లుజరుగుతున్నాయన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ , నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ ఆక్టివిటీస్ ,వివిధ కళాశాలల జాతీయ సేవా పథక బాధ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్స్, వివిధ స్వచ్ఛంద సంఘాలు, యువజన సంఘాల సహకారంతో 150 రక్తదాన శిబిరాలను తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ జె రవికుమార్, ఓ ఎస్ డి . డి ఆర్ హరికాంత్ , ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ గోపికృష్ణ, నిఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతు కుటుంబానికి 5 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

- **రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 10**
నీటిమట్టం తగ్గి బోర్లు ఎండిపోయి అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన కవులు రైతు మోటే నరసింహ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిరిపురం గ్రామానికి చెందిన మోటే నరసింహ క్రిమి సంహారకమందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా స్థానిక రామన్నపేట ప్రభుత్వాసుపత్రిలో, రైతు సంఘం ఆధ్వర్యంలో మరణించిన కౌలు రైతు మృతదేహాన్ని పరామర్శించి అనంతరం మాట్లాడుతూ, సిరిపురం గ్రామానికి చెందిన మోటే నరసింహ గ్రామంలో 14 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. భూగర్భ జలాలు అడుగంటి వేసిన బోర్లు పోయకపోవడంతో సుమారుగా ఐదు ఎకరాల వరి పంట ఎండిపోవడంతో, పెట్టుబడికి వడ్డీకి అప్పులు తెచ్చి అప్పులు కట్టలేక గత పది రోజులుగా వేదన చెందుతున్నాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.



ఒక కూతురు పెళ్లి చేయాల్సి ఉంది.అప్పుల భయంతో మానసిక వేదనతో మృతి చెందడం జరిగింది. కౌలు రైతుల కు రైతుబంధు అమలు చేయాలని మృతి చెందిన నరసింహ కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియాచెల్లించి వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాజీ ఎంపీటీసీ ఉన్న వెంకటేశం టీఆర్ఎస్ నాయకులు కూనూరు ముత్తయ్య,బావండ్లపల్లి బాలరాజు,రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ బలుగురి ఉపేందర్,మోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.


# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

## రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**
వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, వ్యవసాయ సాగులో చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ రాహుల్ బొజ్జలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి వ్యవసాయ సాగులో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వేసవికాలంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి పంట సాగు కొరకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే 15 రోజులలో ప్రాజెక్టుల పరిధిలో లోతట్టు ప్రాంతాల వరకు వ్యవసాయ సాగుకు నీటిని అందించేందుకు ప్రణాళికబద్ధంగా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బోర్వెల్, బావుల ఆధారిత పంటలకు సంబంధించి రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా తగు చర్యలు తీసుకోవాలని,



వ్యవసాయ భూములలో తేమ కలిగి ఉండే విధంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఒకే రకమైన పంట సాగుతో భూసారం తగ్గే అవకాశం ఉంటుందని, వాణిజ్య, కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ పంట సాగును చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో



విద్యుత్ సమస్యలు లేవని, పంట సాగుకు అవసరమైన నీటిని అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించాలని, సమస్యల పరిష్కరిస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై అనుకూల వార్తా కథనాలు సైతం ప్రజల్లోకి వెళ్ళే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ద్వారా పంట సాగులో చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంటల సాగులో వ్యవసాయ, వ్యవసాయ విస్తరణాధికారులతో రైతులకు అవసరమైన మెళకువలు అందిస్తూ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ.డి. శ్రీనివాస్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బాధిత గ్రామస్తులు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**



బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామ శివారులోని శాంతిఖని గని ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, నిజామాబాద్ రీజనల్ ఆఫీస్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ల ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ఎక్స్ టెన్షన్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు గ్రామాలైన బట్వాన్ పల్లి, పెర్కపల్లి, ఆకెనపల్లి, లింగపూర్, తాళ్ల గురిజాల గ్రామాల ప్రజలను వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలపకుండా వందలాది పోలీసులు, సింగరేణి S & PC సిబ్బంది అడ్డుకోవడం జరిగిందనీ. కావున ప్రభావిత గ్రామాల ప్రజల అభిప్రాయాలను తీసుకోవడం కోసం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని ప్రభావిత గ్రామాలైన బట్వాన్ పల్లి, పెర్కపల్లి, ఆకెనపల్లి, లింగపూర్, తాళ్ల గురిజాల గ్రామాలలో గ్రామాల వారీగా మళ్లీ నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో వినతిపత్రం అందచేసిన ప్రభావిత గ్రామాల రైతులు, ప్రజలు. సింగతి కిరణ్ కుమార్, కందుల రాకేష్ కుమార్, ఆకిరెడ్డి శంకర్, కందుల శంకరయ్య, గోమాస శ్రీనివాస్ ( మాజీ ఎంపీపీ ), తొంగల మల్లేష్ ( మాజీ ఎంపీపీ ),సింగతి నరేందర్, గోమాస వినోద్ కుమార్, అచ్చె శివ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన సీపీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి

- ఘనంగా వీడ్కోలు పలికిన రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది
- పోలీసు అధికారులు, సిబ్బంది వాహనం లాగి వీడ్కోలు.
- హెూం గార్డ్ ఆఫీసర్ నుండి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసిన సీపీ



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**



పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో బదిలీ పై వెళు_న్న ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి కి పోలీసుల గౌరవ వందనాలు సమర్పించి, గజమాలలతో సత్కరించి వాహనంలో సీపీని హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు కమీషనరేట్ పోలీసు అధికారులందరూ సిబ్బంది వాహనం కు ఏర్పాటు చేసిన తాడును లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీ పై వెళ్తున్న సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పని చేసిన సమయం, చేసిన కార్యక్రమాలు మరువలేనివని ఎంతో తృప్తి నీ ఇచ్చాయని తెలియజేశారు. 13 నెలలపాటు చేసిన సమయంలో సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందికి మరియు సీపీఓ సిబ్బందికి ప్రతి ఒక్కరికి సీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కష్టపడుతూ అందరి సమన్వయము తో పార్లమెంటు ఎన్నికలను, VVIP ల కార్యక్రమాలు, పోటీ పరీక్షలు, పండుగలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పని చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఇక్కడి ఆఫీసర్లు, సిబ్బంది సమస్వయం, ఒక టీమ్ లాగా అందరూ కలిసి కట్టుగా పని చేయడం బాగుందన్నారు.

## రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాలు సాధించిన మంచిర్యాల వాసి

- మౌంటేన్ బైక్ సైక్లింగ్ లో నెన్నెల వాసి
- రాష్ట్ర స్థాయిలో రెండు బంగారు పథకాలు సాధించి జిల్లాకు పేరు తెచ్చిన గిరిజన బిడ్డ




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం లోని నార్వాయిపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కున్సోత్ రవి, తార ల కుమార్తె స్నేహ రంగారెడ్డి జిల్లా కోయడ వేదికగా 9వ రాష్ట్రస్థాయి మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్ షిప్ ఈనెల 7 నుండి 9 వ తేదీ వరకు జరిగగా కున్సోత్ స్నేహ రెండు బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ సెక్రెటరీ భూలోకం విజయ కాంతారావు, ఒలంపిక్ అసోసియేషన్ మల్లారెడ్డి, వెంకట నరసయ్య, సిద్దిపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ కోచ్ సంజీవ్, పిటి హరిక పలువురు అభినందించారు.

# బాధ్యతలు స్వీకరించిన సిపి

- రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**



రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డిఐజి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డి ఐ జి పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాదపూర్వకంగా కలుసి పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.



ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ , చట్ట పరిది లో common man కు న్యాయం జరిగేలా చూస్తామని , ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అన్నారు. 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు. ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్ గా నియమించబడ్డారు. నూతన సిపిని మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ పి . కరుణకార్ , పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏ ఆర్ ఏసీపీ లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ





మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన అంబటి పద్మ తన భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, తాను గతంలో మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి శిక్షకురాలిగా, రైతు సంఘాల శిక్షకురాలిగా, ఎన్నికల సర్వేలో సైతం పని చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన బార్ల కాంతమ్మ తాను ధరణి పోర్టల్లో చేసుకున్న దరఖాస్తును పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన పోతురాజుల పోచయ్య తనకు అక్కలపల్లి గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి వచ్చిన తరువాత లావుని పట్టాగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన లింగం రేవతి తాను అంగన్వాడీ టీచర్ గా పని చేసి పదవీ విరమణ పొందానని, ఈ క్రమంలో తనకు రావలసిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్, ఆసరా ఫించన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన సంబారి అంజయ్య తనకు గల పట్టా భూమి నిషేధిత జాబితాలో చూపుతుందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్ద్ గ్రామానికి చెందిన బియ్యాల నిరోష తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా గ్రామ శివారులోని భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమికి తమకు అసైన్మెంట్ పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి

- బిసి ఉద్యమంలో మహిళలు ముందుండాలి.
- బీసీ సమాజ్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**

బిసి సమాజ్ మహిళ కమిటీ ఆధ్వర్యంలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి మాట్లాడుతూ క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితోనే మహిళ సాధికారత సాధిద్దామని అన్నారు సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయిని రచయిత్రి ఆమె నిన్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య కులమతా భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది కుల వ్యవస్థకు పితృస్వామ్యకి వ్యతిరేకంగా శూద్రుల అతిశద్రుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు భావించారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసింది ఆమె ఆధునిక భారత్ దేశంలో ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందనీ బిసి రాజ్యాధికార సాధన లో మహిళలు ముఖ్య భూమిక పోషించాలని బీసీ ఉద్యమంలో మహిళ మేధావులు పాల్గొని బీసీ రాజ్యాధికార సాధన లో భాగస్వామ్యులు కావాలని మహిళలను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీసీ సమాజ్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు , ఈన వంక నాగలక్ష్మి, బూర్ల జ్యోతి. పొడేటి సంగీత, శ్రీరామోజు సాంబలక్ష్మి, రాపాక సారిక, కుమ్మరి రజిని, బొంపల్లి సునీత, సముద్రాల కవిత, చొప్పరి కవిత, శ్రీదేవి, రోడ్డ స్వర్ణలత తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కొనియాడారు



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కి 200 కోట్లు కేటాయింపు

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 10**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి రాష్ట్రంలో 11600 కోట్లు నిధులు మంజూరు కాగా మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలోని రెబ్బనపల్లి గ్రామంలో గల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దండేపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, సంబరాలు జరుపుకున్న మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాష్ట్ర నాయకులు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు 200 కోట్లు రూపాయలు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మంచిర్యాల నియోజకవర్గానికి కృషి చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..

## సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

**మార్చి 10,11,12 డి హెచ్ పి ఎస్ సమావేశాలు**

వేములవాడ వెలుతురు మార్చి 10:
దేశానికి స్వతంత్ర వచ్చే 75 సంవత్సరాలు దాటిన నేటికీ దళితులకు స్వతంత్ర ఫలాలు ఇంకా పూర్తిగా అందలేదని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలు వేములవాడ మంజునాథ్ హాల్లో కె యేసు రత్నం, మంద సుదర్శన్ అధ్యక్షున సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక మూల ప్రతీ మూడు నిముషాలకు ఒక దళితుని మీద దాడి జరుగుతోందని, ప్రతీరోజు ఒక దళితుని ఇల్లు తగులపెట్టబడుతోందని, ప్రతీ వారం రోజులకు ఒక దళిత మహిళ అత్యాచారానికి గురవుతోందని నేషనల్ ఎస్సీ కమీషన్ వెల్లడించింది. తాజాగా




ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న సందర్భాల్ని కూడా పై జాబితాలో చేర్చాల్సి ఉంది. దళితులకు రక్షణను కల్పించాల్సిన ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నది పాలకులే. ఏడేండ్ల లోపు శిక్షపడితే స్టేషన్ బెయిల్ ఇవ్వడమే అడ్డంకిగా మారుతున్నది. దేశవ్యాప్తంగా దళితులకు కనీస రక్షణ కరువవుతున్నది. మోదీ ప్రధాని అయ్యాక సుమారు రెండు లక్షల దాడులు జరిగినట్టు కేంద్ర సామాజిక న్యాయ శాఖే ప్రకటించింది. ప్రతీ చిన్న విషయంలోను దళితులనే టార్గెట్ చేయడం బీజేపీ పాలనలో పరిపాటిగా మారింది. దేశాన్ని విస్మయానికి గురిచేసిన గిరిజనుడిపై మూత్ర విసర్జన, మణిపూర్‌లో ఇద్దరు గిరిజన యువతులను వివస్త్రలుగా చేసి ఊరేగించిన ఘటన వంటివన్నీ ఇందులో భాగమే. అయినా సరే వీటి మీద మన మోదీగారు నోరు విప్పరుగాక విప్పరు. అదే సనాతన ధర్మం అంశంలో మాత్రం దాడులు తిప్పి కొట్టాలంటూ దేశ ప్రజలను రెచ్చగొట్టడంలో ముందుంటారు. అని అన్నారు.గుంటి వేణు సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దళితులకు భూమి సమస్య ఉంది. భూమి హక్కు కోసం దళిత హక్కుల పోరాట సమితి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా కుల వివక్షత అంటరానితనం ఇంకా పోలేదు. దళితుల విద్య , కోసం వైద్య కోసం ఉపాధి హక్కుల సాధన కొరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. సమావేశంలో తాళ్లపల్లి లక్ష్మణ్, బి అశోక్, కే రాజరత్నం, కే రత్నకుమారి, బి లక్ష్మీపతి, కె సహదేవ్, సలిగంటి శ్రీనివాస్, ఏ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం

- బలవన్మరణానికి పాల్పడిన వరుడు
- శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబం



**జగిత్యాల,మార్చి10 ( వెలుతురు):**
పెళ్లితో కళకళలాడాల్సి ఇళ్లు కాస్త బంధువుల రోదనలతో నిండిపోయింది. పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పచ్చని పందిరిలో అంగరంగ వైభవంగా జరగాల్సి పెళ్లి.. వరుడి ఆత్మహత్యతో బంధువుల రోదనలతో మునిగిపోయింది. అప్పటి వరకు ఆనందంగా గడిపిన ఆ కుటుంబం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. జగిత్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన అందరినీ కలిచివేస్తోంది. వెల్లుల్ల గ్రామానికి చెందిన కిరణ్‌కు వారం క్రితమే నిశ్చితార్థం జరిగింది. ఆదివారం ఉదయం పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లికి అన్ని కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. రెండు మూడు రోజుల క్రితమే కిరణ్ ఫోటో షూట్‌కు కూడా వెళ్లాడు. అంతాబాగానే ఉందనుకున్న సమయంలో మరో 24 గంటల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు కిరణ్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అమ్మాయి తరపు, అబ్బాయి తరపు అంతా బాగానే ఉందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. అయితే కిరణ్‌ను ఎవరైనా ఎగతాలి చేశారా లేక ఇంకేదైనా కారణమా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. వరుడి బలవన్మరణంతో రెండు కుటుంబాల్లో కూడా విషాదఛాయలు అలముకున్నాయి. మరికొద్దిగంటల్లో పెళ్లిపీటలపై కూర్చోవాల్సిన వరుడు కిరణ్ ఇలా సూసైడ్ చేసుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# వాతావరణంలో భిన్నమార్పులు

- మార్చినెలలో చలితీవ్రత.. మంటలు పెట్టుకొని ఉపశమనం



**యాదాద్రి భువనగిరి, మార్చి10 ( వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రజలు చలితో వణికిపోతున్నారు. ఉదయం, రాత్రి చలి వనికిస్తుండడంతో మంటలు కాగుతూ కనిపిస్తున్నారు. గత వారం రోజులుగా వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రత తగ్గిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో రాత్రి వేళలో ఇంటా బయట తిరగడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి. గ్రామాల్లో ఉదయం 8,9 గంటల వరకు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చిరు వ్యాపారుల చలికి ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఎండాకాలంలో సైతం చలి మంటలకు కాచుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. సాధారణంగా సెప్టెంబర్ నుంచి జనవరి నెలల మధ్య మంచు కురుస్తూ ఉంటుంది. సంక్రాంతి తర్వాత వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. కానీ దీనికి భిన్నంగా మార్చి నెలలోనూ కొన్ని ప్రాంతాల్లో మంచు దుప్పటి కప్పేస్తున్నది. శనివారం ఉదయం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్ర శివారుతోపాటు, బీబీగూడెం, అక్కలదేవి గూడెం, సూర్యాపేట-ఖమ్మం రహదారి, హైదరాబాద్-ఖమ్మం రహదారిపై దట్టంగా మంచు కమ్మేసింది. రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పలేదు. ఉదయం 8 గంటలు అయినా మంచు దుప్పటి వదలకపోవడంతో ఇదెక్కడి కాలమని, ఒక్కరోజులో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. కాగా, రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొన్నది. ఉదయం 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల తర్వాత చలిగాలులు వీస్తున్నాయి. 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# పార్టీకి దోహ్రం చేస్తున్నారని మావోయిస్టుల లేఖ

- అటవీ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్ కగార్
- ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్



**ఛత్తీస్‌గఢ్,మార్చి10( వెలుతురు):**
అటవీ సంపదను కేంద్ర ప్రభుత్వం దోచుకునేందుకు ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిందని మావోయిస్టులు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సౌత్ బస్తర్ డీ.వీ.సీ.ఏం సభ్యు డు మొడీయం దినేష్ అతని భార్య కళ పార్టీ డబ్బుతో పారిపోయి పోలీసులకు లొంగిపోయారు. ఇరవై ఏళ్ల ఉద్యమ జీవితంలో ఉన్న దినేష్ పార్టీకి ద్రోహం చేశారని మావోయిస్టులు లేఖలో ప్రస్తావించారు. తీవ్రమైన అణచివేతకు గురైన వారు శత్రువుకు లొంగిపోతారని మావోయిస్టులు తెలిపారు. త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని 'ఆపరేషన్ కగార్' యుద్ధాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. సౌత్ సబ్ జోనల్ బ్యూరో పేరుతో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. కాగా.. దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని గత కొంత కాలంగా మావోయిస్టులు కోరుతున్న విషయం తెలిసిందే. దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని మావోయిస్టులు డిమాండ్ చేశారు. అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, అడవుల్లో ఆదివాసీలకు మావోయిస్టులు అండ అని అన్నారు. ఆదివాసీలను లేకుండా చేసి అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, దీనిని ప్రజలు, మేధావులు తిప్పికొట్టాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు.

# సంపాదనలో సగం మద్యానికే ఖర్చు

- ఖజానాను ముంచుతున్న సబ్సిడీలు
- నగదు బదిలీ పథకాలతో దుబారా



**విజయవాడ,మార్చి7( వెలుతురు):**
కూలీనాలీ చేసుకునే పేదలు తమ డబ్బులో ముప్పావు వంతు మద్యానికే తగలేస్తున్నారు. మద్యం ధరలు పెరిగినా అమ్మకాలు తగ్గడం లేదు. కిలో రూపాయి బియ్యాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. సబ్సిడీ పథకాలకు ప్రజలను అలవాటు చేసి వారిని నిర్వీర్యులుగా చేయడం లో ప్రభుత్వాలు పోటీపడుతున్నాయి. నగదు బదిలీ పథకాలు ఇబ్బడిముబ్బడిగా సాగుతున్నాయి. తమ సొంత ఖాజానా నుంచి ఇస్తున్నట్లుగా ప్రస్తుతం గ్రామాల్లో కూలీలు దొరకడం కష్టంగా మారింది. వ్యవసాయ కూలీల సంగతి చెప్పనక్కర్లేదు. జిఎస్టీతో ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్న కేంద్రం దుబారా ఖర్చులు మాత్రం తగ్గించుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల పన్నులు కట్టలేక మధ్యతరగతి ప్రజల నడ్డి విరుగుతోంది. పన్నులు కట్టే ప్రజలకు జవాబుదారీ లేకుండాపోతోంది. ధరల విషయంలో పల్లెలకు పట్టణాలకు తేడా లేకుండా పోయింది. కూలీనాలీ చేసుకునే వారు కిక్కులేనిదే ఉండడం లేదు. దీంతో సంపాదించిన దాంట్లో అధిక భాగం తాగడానికే తగలేస్తున్నారు. ఉపాధిహామీ కింద నిర్మాణాత్మక పనులు చేయించాలన్న డిమాండ్‌పై కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం లేదు. వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న వినతులను పక్కన పెట్టింది. ఉపాధి హామీకింద ఏటా వేలాది కోట్లు ఖర్చు చేస్తున్నా పనికి వచ్చే పనులు జరగడం లేదు. దీనిని సమీక్షించాలన్న కనీస పరిజ్ఞానం కూడా ప్రభుత్వానికి కలగడం లేదు. దీంతో గ్రామాల్లో వ్యవసాయ కూలీలు కరువయ్యారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో కూలీలు ఎందుకు దొరకడం లేదన్న ఆలోచన చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా రూపాయికే కిలో బియ్యం పథకాన్ని కొనసాగించడం సరికాదు. దీనిని తొలగించడం వల్ల వేలకోట్ల రూపాయల వృథాను అడ్డుకోవచ్చు. అయినా సమీక్షించడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సాహసిం చడం లేదు. రూపాయికి చాయ్ కూడా రాని రోజుల్లో ఇంకా ఈ పథకం కోసం వేలకోట్లు ప్రజల దనాన్ని దుబారా చేస్తున్నారు. ఈ బియ్యం పథకం ప్రభుత్వాలకు గుదిబండగా మారినా గంట కట్టేదెవరన్నది సాహసించడం లేదు. ఓట్లతో ముడిపడి ఉన్న ఈ పథకాన్ని తొలగించాల్సిందే. తెలుగు రాష్ట్రాల ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతున్న కిలో రూపాయి బియ్యాన్ని తక్షణం తొలగించడం ద్వారా ప్రజల సొమ్ముకు రక్షణగా నిలవాలి. ఆర్థిక మాంద్యంతో అతలా కుతలం అవుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పథకంపై సమీక్షించి అక్రమాలను అరికట్టాలి. కొందరికి ఈ పథకం వరంగా మారింది. బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్న ఘటనలు కూడా ఉన్నాయి. మరోవైపు కిలో రూపాయికే ఇస్తున్న చౌక బియ్యం అక్రమంగా రాష్ట్రాల సరిహద్దులు దాటుతున్నాయి. పేదలు కడుపునిండా తినాలన్న ఈ పథకం ఇప్పుడు కొందరికి వ్యాపారంగా మారింది. మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. అలాగే రీసైక్లింగ్ పేరుతో సన్నబియ్యంగా మార్చి అమ్ముకునే వ్యాపారంగా మారింది. చెక్‌పోస్టులు,తనిఖీ కేంద్రాలు, పోలీసులు ఉన్నా బియ్యం రవాణాను అడ్డుకోలేకపోతున్నారు. ఎవరి స్థాయిలో వారికి మామూళ్లు అందుతుండటంతో వ్యాపారం జోరుగా సాగుతోందన్నది కఠోర సత్యం. ఫలితంగా పేదలపేరుతో సర్కార్ అందచేస్తున్న బియ్యం అక్రమార్కుల జేబులు నింపుతున్నాయి. ఇక కొందరు ఈ బియ్యాన్ని అమ్ముకుని సన్నబియయం కొనుక్కుని తింటున్నారు. చాలామంది తెల్ల రేషన్ కార్డుదారులు ఈ బియ్యాన్ని అమ్ముకోవడానకే ఇష్టపడుతున్నారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు సంగతి ఎలా ఉన్నా లక్ష్యం మాత్రం నీరుగారుతోంది. తద్వారా ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న నిధులు వృధా అవుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ సబ్సిడీ తొలగించి నగదు బదిలీ చేపట్టింది కేంద్రం. దీంతో గ్యాస్ సబ్సిడీలో కొంతయినా అక్రమాలను అరికట్టగలిగారు. బియ్యం పథకం కోసం సబ్సిడీ రూపంలో వేలకోట్లతో పాటు పెద్ద యంత్రాంగం పనిచేయాల్సి వస్తోంది. ఇలాంటి దుబారాను అరికట్టి నిజమైన పేదలకు లబ్ది చేకూర్చేలా కార్యాచరణ చేయాలి. బియ్యం పథకాన్ని ఎత్తేసే ఆలోచన చేస్తే మంచిది. రూపాయికి విలువ లేని సమయంలో కిలో బియ్యాన్ని అందచేసి అక్రమాలకు తావీయకుండా దీనిని ఎప్పుడో తొలగించాల్సింది. రైతు బజార్లను పటిష్టం చేసి అక్కడే అన్ని సరకులను తక్కువ ధరలకు అమ్మితే పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసినవారం అవుతాం. అంతేగాని రూపాయికే బియ్యం ఇచ్చి వృధాను ప్రోత్సహించడం ప్రభుత్వాలకు మంచిది కాదు. ఉమ్మడి ఎపిలో సబ్సిడీ బియ్యం ధరను పెంచినందుకు అప్పట్లో సిఎంగా ఉన్న చంద్రబాబుపై విమర్శలు చేశారు. ఆరోజుల్లోనే ఆయన దీనిని ఐదు రూపాయలకు పెంచారు. కానీ ఇప్పుడు రూపాయికే బియ్యం కావడంతో అక్రమ వ్యాపారానికి తెరతీసారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలకు బియ్యం సేకరణ తలకు మించిన భారంగా మారింది. జాతీయ భద్రత చట్టం కింద కొంత కేంద్రం సబ్సిడీ బియ్యాన్ని అందిస్తోంది. మిగిలిన లక్షల కార్డులకు పంపిణీ చేస్తున్న బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించాల్సి వస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడుతోంది. ఇదంతా ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న సొమ్ము అని పాలకులు గుర్తించాలి. దీనిపై తోణం సమీక్షించి ధరలను పెంచడంతో పాటు, అక్రమాలను అరికట్టాలి. బయోమెట్రిక్ తీసుకుని వచ్చినా బియ్యాన్ని అమ్ముకుంటూనే ఉన్నారు.

# అయ్యో .. వారిది సజీవ సమాధేనా

- ప్రశ్నర్థకంగా మారిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు

**నాగర్ కర్నూలుమార్చి10 ( వెలుతురు):**

*దక్షిణ తెలంగాణాలో పాలమూరు, నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు త్రాగునీరు అందించే బహుళార్ధ సాధక ప్రాజెక్ట్ ఎస్ ఎల్ బి సి (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం) భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారింది. పద్దెనిమిది రోజుల క్రితం టన్నెల్ కూలిన ప్రమాద ఘటనలో ఒక మృతదేహం వెలికి తీయగా మరో ఏడుగురి ఆచూకీ ఇప్పటికి లభించలేదు. కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు సంయుక్తంగా అత్యాధునిక సాంకేతికత వినియోగించి రెస్క్యూ చర్యలు చేపట్టినప్పటికి ఆశించిన ఫలితం రావడం లేదు.ఈ దుర్గటన పై ప్రజలు, ప్రతి పక్షాలనుండి భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.*




నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (SLBC) టన్నెల్లో ఇటీవల జరిగిన ప్రమాదం రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఫిబ్రవరి 22, 2025న ఉదయం 8:30 గంటల సమయంలో టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు.ఈ ఘటనపై ప్రభుత్వం, విపత్తు స్పందన బలగాలు, సైన్యం, సింగరేణి సంస్థలు తక్షణ చర్యలు చేపట్టాయి. సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు ఈ ఘటనపై తమ స్పందనను భిన్నంగా వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలను ప్రారంభించింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాలు శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుండి ఎన్డీఆర్ఎఫ్, నేవీ, జి పి ఆర్, సింగరేణి,స్పెషల్ డాగ్ స్కాడ్ ఇతర సాంకేతిక బృందాలను కేంద్రమంత్రి ఆదేశాలతో రప్పించారు.నిరంతర రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నప్పటికి టన్నెల్ లో కురుకుపోయిన మట్టి, బురద, నీటి ఉట ల కారణంగా సహాయక చర్యలకు అడ్డంకి గా మారింది.

**విపక్షాల స్పందన:**

ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. భారత రాష్ట్ర సమితి (BRS) నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల కుటుంబాలు వారి కుటుంబ సభ్యులను సురక్షితంగా తిరిగి తీసుకు వచ్చేందుకు ప్రార్థనలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రజలు సహాయక చర్యలను వేగవంతం చేయాలని,ప్రమాదానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఇప్పుడున్న పరిస్థితి**

ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ఘటన లో ప్రస్తుతం సహాయక చర్యలు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.టన్నెల్లో మట్టి, బురద, నీరు భారీగా చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు ప్రత్యేక వ్యూహాలతో పనిచేస్తున్నాయి. టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా డామేజ్ అయ్యింది, ఇది సహాయక చర్యలను మరింత క్లిష్టతరం చేసింది.ఈ ప్రమాదం కారణంగా ప్రాజెక్టు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది.ప్రాజెక్ట్ భవిష్యత్తు పై నీలి నీడలు కమ్ముకున్నాయి. టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు వివిధ రాష్ట్రాలకు చెందినవారు. ప్రభుత్వం వారి సురక్షిత రక్షణకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే జిపియర్, డాగ్ స్కాడ్, ర్యాట్ మాన్ హోలర్స్, సింగరేణి, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహాయంతో ఒక మృత దేహాన్ని వెలికి తీశారు. మిగిలిన వారి ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ తెగిపోవడం,నీరు, మట్టి, బురద చేరడం సహాయక చర్యలకు ప్రధాన ఆటంకాలుగా నిలిచాయి.

ఈ ప్రమాదం రాష్ట్రంలోని ప్రాజెక్ట్ ల భద్రతా ప్రమాణాలపై చర్చను రేకెత్తించింది. ప్రభుత్వం, రెస్క్యూ బృందాలు, సైన్యం, సింగరేణి సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. కానీ ఆశించిన ఫలితం మాత్రం దక్కలేదు.

# ఫ్రాడ్ అంటూనే ఫ్రాడ్ లో ముంచేస్తున్నారు...

**హైదరాబాద్, మార్చి 10, ( వెలుతురు)**

హైదరాబాద్‌లో మరో అతిపెద్ద స్కాం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే మార్కెట్‌లో పెద్ద పెద్ద కుంభకోణాలు వెలుగులోకి వస్తుండగా.. ఇప్పుడు మరో కొత్త స్కాం బయటపడింది. అందులోనూ పూటకో సైబర్ మోసం వెలుగులోకి వస్తూ.. జనాలను గజగజా వణికిస్తున్నాయి. అమాయకులను బురిడీ కొట్టిస్తూ ఖాతాలు ఖాళీ చేస్తున్న సైబర్ నేరగాళ్లను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా.. కొత్త కొత్త రూపాల్లో దోపిడీలకు పాల్పడుతూ సవాళ్లు విసురుతూనే ఉన్నారు. మోసం జరుగుతుంది అని తెలుసుకునేలోపే.. జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతుండటంతో.. లబోదిబోమంటూ గుండెలు బాదుకోవటమే బాధితుల వంతవుతోంది. ఈ నేపథ్యంలో.. నగరంలో కొత్త స్కాం వెలుగులోకి వచ్చింది.అమెరికాకు చెందిన 'పే పాల్' యాప్ వినియోగిస్తున్న కస్టమర్ల డేటాను చోరీ చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. విదేశాల్లో ఉంటున్న కస్టమర్లే టార్గెట్‌గా ఈ కుంభకోణానికి తెరతీసినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో పాటు.. హ్యాక్ అయిన బ్యాంకు ఖాతాలను సరిచేస్తామంటూ కస్టమర్లను నమ్మించి.. బ్యాంకు




అకౌంట్, డెబిట్, క్రెడిక్ కార్డుల వివరాలు సేకరించి ఖాతాల్లో నగదు కాజేస్తున్నట్టు గుర్తించారు. ఈ కాల్ సెంటర్ మీద.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సోదాలు చేసి సుమారు 63 మందిని అదుపులోకి తీసుకుంది. అలాగే, భారీగా కంప్యూటర్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంది. హైటెక్ సిటీలోని పత్రికా నగర్ వేదికగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా ఆగడాల గురించి.. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వెల్లడించారు. ఈ స్కాంలో భాగంగా ఇప్పటివరకు 63 మంది సైబర్ నేరగాళ్లను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. నిందితుల్లో ఎక్కువ మంది ఈశాన్య దేశాలకు చెందిన వాళ్లే ఉన్నారని తెలిపారు. అమెరికాకి చెందిన పే పాల్ అనే యాప్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని.. అధునాతన సాఫ్ట్ వేర్లు (ఐబీమ్, ఎక్స్ లైట్) ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్టు వివరించారు.విదేశాల్లో ఉన్న కస్టమర్లనే లక్ష్యంగా చేసుకుని ఫిషింగ్ మెయిల్స్ పంపుతున్నారని... ఫ్రాడ్ ప్రివెన్షన్ టీమ్ అని చెప్పుకుంటూ కాల్స్ చేస్తున్నారని అధికారులు తెలిపారు. 63 మంది నిందితుల్లో 22 మంది అమ్మాయిలు ఉన్నట్టు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి వీళ్లను రిక్రూట్ చేసుకున్నారని చెప్పుకొచ్చారు. కాల్ సెంటర్‌లో ఉద్యోగాల పేరుతో వీరిని నియమించుకున్నట్టు తెలిపారు. ఎలా సైబర్ నేరాలకు పాల్పడాలో కూడా శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఒక్కొకరికి రూ. 30 వేల జీతం కూడా ఇచ్చారని అధికారులు వివరించారు. ఎక్సిటో సొల్యూషన్స్ ఎండీ చందా మనస్వినిని కూడా అరెస్ట్ చేసినట్టు అధికారులు ప్రకటించారు. నెట్‌వర్క్‌ను ఆపరేట్ చేస్తున్న జాదు భాయ్, రాహుల్ అలియాస్ ప్రతిక్‌ను కూడా అదుపులోకి తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నిందితుల నుంచి 52 మొబైల్ ఫోన్స్, 63 ల్యాప్ టాప్స్, 27 ఐడీ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు.

## జనసేన ఆవిర్భావానికి భారీగా ఏర్పట్లు

● స్వయంగా పరిశీలించిన నాదెండల మనోహర్



**కాకినాడ,మార్చి10( వెలుతురు):**
ఈ నెల 14వ తేదీన సాయంత్రం 4 గంటలకు జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ ప్రారంభం అవుతుందని నాదెండ్ల మనోహర్ అన్నారు .. భాష, సంస్కృతిని గౌరవించుకునేలా సభ జరుగుతుంది.. సభ పూర్తయిన తర్వాత పారిశుద్ధ్యం భాద్యత కూడా మేమే తీసుకుంటాం.. భారత దేశంలో ఏ పార్టీ కూడా ఈ విధంగా పర్యావరణం కూడా ఆలోచించి ఉండదన్నారు జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్.. కాగా, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ సారి పిఠాపురం వేదికగా నిర్వహించేందుకు జనసేన పార్టీ ఏర్పాట్లు పూర్తి చేస్తోంది.. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారడం.. పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం కావడం.. కీలక శాఖలను జనసేన దక్కించుకున్న తర్వాత.. జరుగుతోన్న తొలి ఆవార్భావోత్సవం కాబట్టి.. ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయడానికి జనసేన పార్టీ కసరత్తు చేస్తోంది .. ఈ సభా వేదికగా పార్టీ శ్రేణులకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారు.. పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా అని మంత్రి నాదెండ్ల మనోహన్ అన్నారు. జనసేన ఆవిర్భావోత్సవానికి పిఠాపురం సిద్ధమవుతోన్న వేళ.. ఓవైపు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. మరోవైపు.. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మపై కీలక వ్యాఖ్యలు చేశారు.. వర్మ చాలా సీనియర్ పొలిటీషియన్.. వాళ్ల పార్టీ.. ఆయన విషయంలో నిర్ణయం తీసుకుంటుంది, అది ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేశారు.. వర్మని గౌరవించడంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదన్న ఆయన.. వర్మకి చెక్ పెట్టాల్సిన అవసరం మాకు ఏమి ఉంటుందని ప్రశ్నించారు. ఇక, పవన్ కల్యాణ్ సెక్యూరిటీ విషయంలో డిపార్ట్‌మెంట్‌తో పాటు పార్టీ పరంగా మేం కూడా చూసుకుంటాం.. సభా ప్రాంగణంలో 75 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం.. పిఠాపురం ప్రజలకి కృతజ్ఞతలు చెప్పడానికి ఈ సభ ఏర్పాటు చేశాం అన్నారు..

## ఇంటర్నేషనల్ డ్రగ్ డీలర్ షెహనాజ్ సింగ్ అరెస్ట్

● వెల్లడించిన పంజాబ్ డిజిపి




**చండీఘఘడ్,మార్చి10( వెలుతురు):**
అమెరికా సహా పలు దేశాలకు మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న అంతర్జాతీయ డ్రగ్ డీలర్‌ను పంజాబ్ పోలీసులు పట్టుకున్నారు. ఎఫ్‌బీఐ మోస్ట్‌వాంటెడ్ జాబితాలో ఉన్న ఇంటర్నేషనల్ డ్రగ్ లార్డ్ షెహనాజ్ సింగ్ అలియాస్ షాన్ భిందెర్‌ను అరెస్టు చేసినట్లు పంజాబ్ డీజీపీ సామాజిక మాధ్యమాల్లో ప్రకటించారు. నార్కోటిక్స్ సిండికేట్‌లో అతడు కీలకంగా వ్యవహరిస్తున్నాడని, కొలంబియా నుంచి అమెరికా, కెనడాలోకి మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. షెహనాజ్ అక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టిన అమెరికా ఎఫ్‌బీఐ ఫిబ్రవరి 26న అతడి అనుచరులను అరెస్టు చేసింది. వారినుంచి 391 కేజీల మెథంఫెటమైన్, 109 కేజీల కొకైన్ సహా నాలుగు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ పరిణామాలతో షెహనాజ్ భారత్‌కు పారిపోయి వచ్చాడు. దానిపై నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో పంజాబ్ తర్న్ తరణ్ పోలీసులు రహస్య ఆపరేషన్ చేపట్టారు. అతడి జాడను గుర్తించి తాజాగా అరెస్టు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేరాల కట్టడికి తాము కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పేందుకు ఆ ఆపరేషన్ నిదర్శనమని పంజాబ్ పోలీసులు వెల్లడించారు. డ్రగ్ స్మగ్లర్లు, క్రిమినల్స్‌కు పంజాబ్ స్వర్గధామం కాదని హెచ్చరించారు.

## దాల సహకారంతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం

● అసెంబ్లీలో మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి




**అమరావతి,మార్చి10( వెలుతురు):**
కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కలెక్టరేట్లు, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, అవసరమైన చోట తహసీల్దారు కార్యాలయాలను నిర్మిస్తామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శాసనసభలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ల నిర్మాణంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చిన ఆయన.. కొత్త జిల్లాల్లో కలెక్టరేట్లు, రెవెన్యూ డివిజన్ ఆఫీసులు, అవసరమైన చోట తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని అన్నారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నందున దాతల సహాయంతో నిర్మాణాలు చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నాం అని వెల్లడించారు. దాతల నుండి నిధులు ఎలా సేకరించాలి, ఎలా ఖర్చు పెట్టాలనే అంశాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో వారి పార్టీ కార్యాలయాలను కట్టకోవాలనే తపన తప్ప కొత్త కలెక్టరేట్లు కట్టాలన్న ఆలోచన చేయలేదు అని మండిపడ్డారు.. ఇక, వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న ఆందోళనల నుండి ప్రజల దృష్టిని మరల్చించేందుకు అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారు. కానీ, జిల్లాల విభజనలో గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న లోపాలను వరుసగా సరిచేస్తున్నామని వెల్లడించారు.

# దక్షిణాదికి అన్యాయంపై స్టాలిన్ ఉద్యమం


● కేసీఆర్, రేవంత్, చంద్రబాబు, జగన్‌లకు ఆహ్వానం

**హైదరాబాద్, మార్చి 10, ( వెలుతురు)**
దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై చర్చించుకుని పోరుబాటను డిసైడ్ చేసేందుకు కలసి రావాలని దక్షిణాది నేతలకు స్టాలిన్ లేఖ రాశారు. తమిళనాడులో హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ఓ రేంజ్ లో నడుపుతున్న స్టాలిన్ తాజాగా దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపైనా అందర్నీ ఏకతాటిపైకి తేవాలని నిర్ణయంచుకున్నారు. ఈ మేరకు దక్షిణాదిలోని కీలక నేతలందరికీ సమావేశం అవుదామని ఆహ్వానం పంపారు. ఈ నెల 22వ తేదీన చెన్నైలో సమావేశం అవుదామని పిలుపునిచ్చారు. కర్ణాటక, కేరళతో పాటు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నేతలకూ ఈ ఆహ్వానాన్ని పంపారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనలో జనాభా ప్రాతిపదికన దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న వాదనను చాలా మంది వినిపిస్తున్నారు. అయితే ఇంకా డీలిమిటేషన్ విధి విదానాలు ఖరారు కాలేదు. కానీ జనాభాను సమర్థంగా నియంత్రించినందున దక్షిణాదికి ఇన్సెంటివ్స్ ఇవ్వాల్సింది పోయి పనిష్మెంట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అందుకే పోరాడాలని స్టాలిన్ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఈ అంశంపై గతంలో చాలా స్పందించారు. హాట్ డిబేట్ గా పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతూనే ఉంది. అదే సమయంలో నిధుల పరంగా కూడా అన్యాయం జరుగుతోందన్న వాదనలు ఉన్నాయి. ఈ కారణంగా సమావేశం అవుదామని.. పోరాట పంథాను ఖరారు చేసుకుందామని స్టాలిన్ పిలుపునిస్తున్నారు.



తెలుగు రాష్ట్రాలకు చెందిన సీఎంలు, ప్రతిపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానాలు పంపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లకు.. చంద్రబాబు, జగన్‌లకు ఆహ్వానాలు పంపారు. బీఆర్ఎస్ పార్టీ కూడా స్టాలిన్ విధానాలను సమర్థిస్తోంది. దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని వాదిస్తున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ స్టాలిన్ భేటీకి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే స్టాలిన్ సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఆహ్వానించారు. ఇండియా కూటమిలో స్టాలిన్ కూలక వ్యక్తి. దక్షిణాదికి అన్యాయం విషయంలో రేవంత్ కూడా మాట్లాడుతున్నారు. అందుకే రేవంత్ హాజరవడం ఖాయమే అనుకోవచ్చు. మరి రేవంత్ హాజరయితే కేసీఆర్ హాజరు కావడం అసాధ్యం. కేటీఆర్ కూడా హాజరు కాకపోవచ్చని అంటున్నారు. దక్షిణాదికి అన్యాయం నిజమేనని అయినా రేవంత్ తో కలిసి వేదిక పంచుకోవడం ఇష్టం లేదు కాబట్టి కేసీఆర్ హాజరు కాకపోవచ్చని భావిస్తున్నారు. ఏపీలో చంద్రబాబునాయుడుకు స్టాలిన్ లేఖ రాశారు. చంద్రబాబు ఎన్డీఏలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రతిపాదనలు వచ్చినప్పుడు దక్షిణాదికి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తీసుకుంటానని చెబుతున్నారు. ఈ కారణంగా ఆయన ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం లేదు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఈ అంశంపై ఎలాంటి అభిప్రాయాలు ఉన్నాయో తెలియదు. అయితే ఆయన స్టాలిన్ తో సమావేశానికి హాజరైతే కాంగ్రెస్ కు దగ్గరయ్యారని అంటారు. అందుకే ఆయన కూడా సమావేశానికి హాజరు కాకపోవచ్చని అంటున్నారు. అయితే జగన్ డిల్లీలో ధర్నా చేసినప్పుడు ఇండియా కూటమి పార్టీలు మద్దతు తెలిపాయి కాబట్టి ఇప్పుడు ఆయన ఈ సమావేశానికి హాజరు కావొచ్చని భావిస్తున్నారు.

# రాజ్ భవన్‌కు సాయిరెడ్డి...



**హైదరాబాద్, మార్చి 8, ( వెలుతురు)**
మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయంగా యాక్టివ్ కానున్నారా? అంటే అవుననే అంటున్నారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చూసుకుంటానని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో కర్ణాటకలో తన వ్యవసాయ క్షేత్రంలో ఫొటోలను కూడా పోస్టు చేశారు. అసలు వైసీపీలో నెంబరు టూ గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం కారణమే మిస్టరీగా మారింది. 2014లో ఓటమి పాలయిన తర్వాత దగ్గర నుంచి 2024 పార్టీ ఓటమి పాలయ్యేంత వరకూ జగన్ ను అంటిపెట్టుకుని, పార్టీలో ఆధిపత్యం ప్రదర్శించిన సాయిరెడ్డి ఉన్నట్లుండి తీసుకున్న నిర్ణయం అప్పట్లో చర్చగా మారింది.. బీజేపీలో చేరతారని ప్రచారం పెద్దయెత్తున జరిగినప్పటికీ ఆయన దానిని ఖండించారు. తాను రాజకీయాల జోలికి రానని కూడా తేల్చి చెప్పారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామా చేసింది గవర్నర్ పదవి కోసమేనంటూ అప్పుడే పెద్దయెత్తున క్యాంపెయిన్ జరిగింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా వత్తిడుల కారణంగానే సాయిరెడ్డి రాజీనామా చేసి ఉంటారని, ఒత్తిడులకు, ప్రలోభాలకు తలొగ్గకుండా ఉండాలని, అప్పుడే రాజకీయాలు చేయాలని కూడా జగన్ అన్నారు. తర్వాత విజయసాయిరెడ్డి వైఎస్ షర్మిల ను కూడా కలవడం చర్చనీయాంశమైంది. వైఎస్ షర్మిలపై తాను చేసిన విమర్శలకు వివరణ ఇచ్చుకునేందుకే ఆయన వెళ్లారని చెప్పినా, తర్వాత సాయిరెడ్డి అన్న వ్యాఖ్యలను షర్మిల రివీల్ చేయడంతో ఆయన ఇక వైసీపీ వైపు చూడరని కూడా అర్థమయింది. కొన్ని రోజులుగా సైలెంట్ గా ఉన్న విజయసాయిరెడ్డి ఇటీవల హైదరాబాద్ కు వచ్చిన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ను ఎయిర్ పోర్టులో ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ సభ్యుడిగా ఉండి రిజైన్ చేసిన సాయిరెడ్డి జగదీప్ ధన్ ఖడ్ వద్దకు వచ్చారని భావించినా, సాధారణ కలయిక మాత్రం అనుకోలేమంటున్నారు. భవిష్యత్ లో తనకు గవర్నర్ పదవి వస్తుందని భావించే విజయసాయిరెడ్డి ఉప రాష్ట్రపతిని కలిశారని కూడా అంటున్నారు. ఆయన బీజేపీలో చేరి గవర్నర్ పదవి పొందడం ఖాయమని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ముందుగా జూన్ నెలలో బీజ్జీపీలో చేరడంతో పాటు వెంటనే గవర్నర్ పదవి ఇస్తామన్న ఒప్పందంతోనే ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారంటున్నారు బీజేపీ నేతలతో గత పదేళ్లుగా ఉన్న పరిచయాలు మాత్రమే విజయసాయిరెడ్డి ఈనిర్ణయం తీసుకోవడానికి కారణమని తెలుస్తోంది. జగన్ ను బలహీనం చేయడమే కాకుండా రాజ్యసభలో తమ బలం పెంచుకునే ప్రయత్నంలో భాగంగానే సాయిరెడ్డి రాజీనామా చేశారని, ఆయన గవర్నర్ గా ఏ రాష్ట్రానికి వెళతారన్నది మాత్రమే ఇప్పుడు చర్చ జరుగుతుందని, దాదాపు రాజ్ భవన్ కు వెళ్లడం ఖాయమైపోయిందన్న ప్రచారం హస్తినలో జోరుగా సాగుతుంది. సాయిరెడ్డి మాత్రం తాను మామూలుగానే కలిశానని, కొన్నేళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న పరిచయం కారణంగానే ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు వచ్చానని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# పాక్, ఆఫ్గన్ లకు అమెరికా వెళ్లడం కష్టమే

**న్యూఢిల్లీ, మార్చి 10, ( వెలుతురు)**
అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్‌దుందుడుకు నిర్ణయాలతో అందరినీ భయపెడుతున్నారు. ఇప్పటికే నెల రోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో కొన్నింటిని అక్కడి కోర్టులు నిలిపివేశాయి. అయినా ట్రంప్ మాత్రం దూకుడు తగ్గించడం లేదు. తాజాగా ట్రావెల్ బ్యాన్‌పైదృష్టి పెట్టారు. డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20, 2025న ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, ఆయన వలస విధానాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ తాజాగా పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వ్యక్తులపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఈ బ్యాన్ వచ్చే వారం (అంటే మార్చి 10–16, 2025 మధ్య) అమలులోకి రావచ్చని సూచనలు ఉన్నాయి. ఈ నిషేధం దేశాల భద్రత, వీసా స్క్రీనింగ్ప్రక్రియలోని లోపాల ఆధారంగా రూపొందించబడుతోంది. జనవరి 20న ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, స్టేట్, జస్టిస్, హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మరియు నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగాలు మార్చి 12 నాటికి ట్రావెల్ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను సమర్పించాలని ఆదేశించింది. 2017లో ట్రంప్ ఏడు ముస్లిం ఆధిపత్య దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్‌ను గుర్తు చేస్తూ, ఈ కొత్త బ్యాన్ కూడా ఇలాంటి ఉద్దేశంతోనే ఉండవచ్చు. ఆ బ్యాన్‌ను జో బైడెన్(Jo Biden)2021లో రద్దు చేశారు, కానీ ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్ల యుద్ధంలో అమెరికాకు సహకరించిన లక్షలాది మంది ఆఫ్ఘన్‌లు రిఫ్యూజీ లేదా స్పెషల్ ఇమ్మిగ్రంట్ వీసాల (SIV) కింద అమెరికాలో స్థిరపడేందుకు ఎదురుచూస్తున్నారు. ఈ బ్యాన్ వారిని తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు. ఆఫ్ఘనిస్తాన్పూర్తి ట్రావెల్ బ్యాన్ జాబితాలో చేరుతుందని తెలుస్తోంది. సుమారు 2,00,000 మంది ఆఫ్ఘన్‌లు రిఫ్యూజీ లేదా SIV దరఖాస్తులతో ఆఫ్ఘనిస్తాన్ మరియు ఇతర 90 దేశాల్లో చిక్కుకున్నారు. వీరిలో 20,000 మంది పాకిస్తాన్(లో ఉన్నారు. పాకిస్తాన్ కూడా ఈ జాబితాలో చేరే అవకాశం ఉంది. ఇది జరిగితే, పాకిస్తానీ పౌరులు అమెరికాకు ప్రయాణించలేరు. ఇందులో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర వీసాదారులు కూడా ఉంటారు. ఈ బ్యాన్ ఇంకా అధికారికంగా ప్రకటించబడలేదు. కానీ ఇది త్వరలో అమలులోకి వస్తుందని విశ్వసనీయ వనరులు సూచిస్తున్నాయి. ప్రస్తుతానికి భారత్‌పై ఈ బ్యాన్ ప్రభావం ఉండదు, ఎందుకంటే ఈ చర్చలో భారత్ పేరు ఎక్కడా ప్రస్తావించబడలేదు. అయితే, భారతీయ విద్యార్థులు లేదా H-1B వీసాదారులు ఈ సమస్యను గమనిస్తున్నారు, ఎందుకంటే ట్రంప్ విధానాలు వలసలపై మొత్తం ప్రభావం చూపవచ్చు. పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం బలంగా ఉంది. ఇది భద్రతా కారణాలు మరియు ట్రంప్ యొక్క వలస వ్యతిరేక విధానాల ఆధారంగా జరుగుతుంది. ఇది ఆ దేశాల పౌరులను, ముఖ్యంగా ఆఫ్ఘన్ రిఫ్యూజీలను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.




## స్పేస్ ఎక్స్‌కు ప్రయోగించిన కాసేపటికే పేలిన రాకెట్..

● ఉల్కాపాతాన్ని తలపించిన బ్లాస్టింగ్

**న్యూఢిల్లీ, మార్చి 10, ( వెలుతురు)**
ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ తన వ్యాపారా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలో 2030 నాటికి అంగారకుడిపై నివాసం ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యంతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకు స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో వ్యోమ నౌకలు, రాకెట్లు తయారు చేస్తున్నారు. ఇటీవలే ప్రైవేటు వ్యక్తులను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. తాజాగా స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగంలో విఫలమైంది. ఈ రాకెట్, దాని ఎనిమిదో పరీక్షలో భాగంగా, టెక్సాస్ లోని బోకా చికా నుంచి గగనంలోకి ఎగిరింది. అయితే, అంతరిక్షంలోకి ప్రవేశించిన కొద్ది సమయంలోనే రాకెట్ పేలిపోయి ముక్కలైంది. ఈ పేలుడు శకలాలు దక్షిణ ఫ్లోరిడా మరియు బహమాస్‌లోని ప్రాంతాల్లో పడ్డాయి, ఇది దాదాపు 500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ సంఘటన వల్ల విమాన సేవలకు కొంత అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ప్రయోగం చంద్రుడు, అంగారక గ్రహాలపైకి మానవ సహిత ప్రయాణాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి, అలాగే డమ్మీ ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించినది. అయితే, ఈ ఏడాదిలో ఇది రెండో విఫలమైన ప్రయోగం కావడం గమనార్హం. జనవరి 2025లో జరిగిన స్టార్‌షిప్%–%7 ప్రయోగంలో కూడా రాకెట్ పేలి, శకలాలు కరేబియన్ సముద్రంలోని టర్క్స్ మరియు కైకోస్ దీవులపై పడ్డాయి. తాజాగా స్టార్‌షిప్ రాకెట్ ఇప్పటివరకు ఎనిమిది పరీక్షలను ఎదుర్కొంది. వీటిలో మే 2021లో జరిగిన ఎస్ఎన్–15 టెస్ట్ ఫ్లైట్ మాత్రమే పాక్షికంగా విజయవంతమైంది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాకెట్‌గా పేరొందిన స్టార్‌షిప్ 123 మీటర్ల (403 అడుగులు) ఎత్తుతో నాసా యొక్క శాటర్న్-V రికార్డును అధిగమించింది. దీని నిర్మాణానికి స్పేస్‌ఎక్స్ సుమారు 830 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ రాకెట్‌ను అంగారకుడు మరియు చంద్రుడిపైకి మానవులను చేర్చే లక్ష్యంతో రూపొందించారు. విఫలమైనప్పటికీ, స్పేస్‌ఎక్స్ ఈ పరీక్షలను 'వేగంగా విఫలమై, వేగంగా నేర్చుకోవడం' అనే విధానంలో భాగంగా చూస్తోంది. ఈ సంఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేస్తోంది. తదుపరి ప్రయోగాలకు అనుమతి ఈ దర్యాప్తు ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.





## సినిమాలో అవకాశాలు తగ్గాయి యాడ్స్‌తోనే సంపాదిస్తున్నా

### - ప్రకాష్‌వారియర్

నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమస్ అయ్యింది.తర్వాత సినీరంగంలోకి నటిగా ఎంట్రీ ఇచ్చింది. కథానాయికగా ఆమె నటించిన ఫస్ట్ మూవీ సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా అందులో ఆమె కనిపించిన సీన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో దూసుకుపోయాయి. కట్ చేస్తే.. స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ అం దం, అభినయం కట్టిపడేసిన ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. కానీ సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ బ్యూటీ మాట్లాడుతూ.. తనకు ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదని.. కానీ తాను మాత్రం సోషల్ మీడియా పేజీల ద్వారా ఆదాయం సంపాదిస్తున్నానని తెలిపింది హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క సినిమాతో మలయాళీ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న నటి ప్రియా ప్రకాష్ వారియర్. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఒరు అదార్ లవ్ చిత్రంలోని ఒక పాటలో కన్నుగీటుతూ కనిపించి ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. ఆ తర్వాత నెట్టింట తెగ ట్రెండ్ అయ్యింది. అలాగే మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుంది. ఒక్క రోజులోనే లక్షలాది మంది ఆ నటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటనలు, ప్రమోషన్ ద్వారా దృష్టిని ఆకర్షించింది. దీనివల్ల స్టార్‌కు మంచి ఆదాయం వచ్చింది. ఈ విషయాన్ని ఆ స్టార్ స్వయంగా బహిరంగంగా చెప్పడంతో ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా లేకపోయినా బ్రాండ్ల నుండి ప్రకటనలు వస్తున్నందుకు ఉపశమనం కలిగిస్తోందని తెలిపింది. కానీ తన లక్ష్యం మాత్రం సినిమాల్లో నటించడమే అని తెలిపింది.

## రష్మికకు మద్దతుగా నిలిచిన కొడవ

కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హెూం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.



### ఒకప్పుడు రూ. 2500 కోసం

## డ్యాన్స్ చేసిన బ్యూటీ



కోలీవుడ్ ఇండస్ట్రీ తండ్రి స్టార్ హీరో. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తండ్రి బాటలోనే సినీప్రయాణం స్టార్ట్ చేసింది కూతురు. కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా పవల్ ఫుల్ విలన్‌గా మారి సత్తా చాటుతుంది. ప్రస్తుతం కోట్లాకు యజమానిగా మారిన ఆమె.. ఒకప్పుడు రూ.2500 కోసం రోడ్డుపై డ్యాన్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తమిళ్ స్టార్ బ్యూటీ వరలక్ష్మి శరత్ కుమార్. స్టార్ హీరో శరత్ కుమార్ కూతురే ఆమె. తండ్రి సపోర్ట్ లేకుండానే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నయనతార భర్త విఘ్నేశ్ దర్శకత్వం వహించిన పోడా పోడి సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది వరలక్ష్మి శరత్ కుమార్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అయితే నటిగా ప్రశంసలు అందుకున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం రాలేదు. దీంతో కొన్నాళ్లు సైలెంట్ అయిన ఆమె.. తర్వాత విలన్ పాత్రతో రీఎంట్రీ ఇచ్చింది. ముఖ్యంగా తెలుగులో విలన్ పాత్రలతోనే ఫేమస్ అయ్యింది. తెలుగు,తమిళం, మలయాళం, కన్నడ భాషలలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. డేరింగ్ నటిగా పేరు సంపాదించుకుంది. ఇటీవలే తన స్నేహితుడు నికోలాయ్ సచ్ దేవ్ ను ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఓ డ్యాన్స్ షోలో తన భర్తతో కలిసి పాల్గొంది వరలక్ష్మి. ఆ షోలో ముగ్గురు పిల్లల తల్లి డ్యాన్స్ చేయడం చూసి ఆశ్చర్యపోయింది. ఈ క్రమంలోనే ఆమె మాట్లుడుతూ.. తాను ఇప్పటివరకు ఎవరికీ చెప్పని రహస్యాన్ని చెబుతానని తెలిపింది. గతంలో తాను రోడ్డుపైనే డ్యాన్స్ చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపింది. రూ.2500 కోసం ఫస్ట్ టైం ఓ షో కోసం రోడ్డు మీద డ్యాన్స్ చేశానని తెలిపింది. రోడ్స్ మీద డ్యాన్స్ చేయడం ఎవరూ తప్పుగా భావించవద్దని తెలిపింది.

### ఐఫాలో లాపతా లేడీస్ సంచలనం..

## ఏకంగా పది అవార్డులు

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే 'ఐఫా' అవార్డ్స్ వేడుక రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఘనంగా ముగిసింది. జైపూర్ ఎగ్జిబిష కన్వెన్షన్ సెంటర్‌లో ఈ నెల 8వ తేదీన అట్టహాసంగా ప్రారంభమైన ఈ వేడుక.. ఆదివారంతో ముగిసింది. మొదట డిజిటల్ అవార్డులను ప్రకటించిన నిర్వాహకులు.. ఆదివారం రాత్రి చలనచిత్ర అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో కిరణ్ రావు దర్శకత్వంలో వచ్చిన 'లాపతా లేడీస్' సంచలనం సృష్టించింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ కథ ఇలా ఏకంగా పది కేటగిరీల్లో అవార్డులు గెలుసుకుని సత్తా చాటింది. 'భూల్ భూలయ్యా 3'కు ఉత్తమ నటుడిగా కార్తిక్ ఆర్యన్ అవార్డు సొంతం చేసకున్నారు. బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ ప్రోడక్షన్‌లో వచ్చిన చిత్రం 'లాపతా లేడీస్' . ఆయన మాజీ భార్య కిరణ్ రావ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించింది. జమ్తారా వెబ్‌సిరీస్ ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ్ ఈ మూవీలో హీరోగా నటించగా.. భోజ్‌పురి నటుడు రవి కిషన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా గతేడాది మార్చి 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రం ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నది. సుప్రీం కోర్టు ఆవిర్భవించి 75 ఏళ్లు అయిన సందర్భంగా.. కోర్టు అడ్మినిస్ట్రేట్ వేడుకల్లోనూ ఈ చిత్రం ప్రదర్శితమైంది. 2001లో సాగే కథ ఇది. పల్లెప్రాంతానికి చెందిన ఇద్దరు పెళ్లికూతుళ్లు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారు అవుతారు. ఆ తర్వాత ఎ లాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి? అనేదే ఈ చిత్ర కథ. భారతీయ సమాజంలో కట్టుబాట్ల పేరుతో మహిళల స్వేచ్ఛను హరిస్తున్న తీరుని, వారి ఆకాంక్షలను అణచివేస్తున్న ధోరణిని సందేశాత్మకంగా ఈ చిత్రంలో ఆవిష్కరించారు. ఓ వైపు నవ్విస్తూనే మరోవైపు సీరియస్ అంశాలను చర్చకు తీసుకొచ్చిందీ చిత్రం. పెళ్లి చేసుకొని అత్తారింట్లో సేవలు చేయడానికి మాత్రమే మహిళలు ఉన్నారని, వారికి ఎలాంటి వ్యక్తిగత ఇష్టాలు ఉండవనే ఆలోచనల్లో మార్పు రావాలని దర్శకురాలు కిరణ్‌రావ్ ఈ సినిమా ద్వారా తెలియజెప్పారు. ముఖ్యంగా గ్రామీణ మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేలా ఈ సినిమాను రూపొందించారు. గతేడాది ప్రతిష్టాత్మ టోరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే సుప్రీంకోర్ట్ 75ఏళ్ల వేడుకలో కూడా ప్రదర్శించారు. ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లో జరిగిన 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్' అవార్డుల్లోనూ క్రిటిక్స్ విభాగంలో 'లాపతా లేడీస్' ఉత్తమ చిత్రంగా అవార్డు అందుకోవడం విశేషం. ప్రస్తుతం ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంది.




## ప్రేమ వ్యాపారంగా మారితే.. విడిపోవడమే బేటర్ : తమన్నా



పెళ్లి కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తుగా ఇద్దరూ విడిపోయారనే వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి. ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.' అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.

## కళ్లలో నీళ్లు తిరిగాయి : థమన్



సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ తన సంగీతంతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాడు. సినిమా సినిమాకు అదిరిపోయే మ్యూజిక్ అందిస్తూ దూసుకుపోతున్నాడు. అలాగే పాన్ ఇండియా రేంజ్ లో హిట్స్ అందుకుంటున్నాడు తమన్. ఈ యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో యమా బిజీగా ఉన్నాడు. వైవిధ్యమైన మ్యూజిక్ అందిస్తూ.. కొత్త కొత్త సింగర్స్ ను పరిచయం చేస్తున్నారు తమన్. ప్రస్తుతం ఓజీ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు తమన్. ఇక సోషల్ మీడియాలోనూ తమన్ చాలా యాక్టివ్ గా ఉన్నాడు. రెగ్యులర్‌గా తన సినిమా అప్డేట్స్ ఇస్తూ అభిమానులకు కిక్ ఇస్తుంటారు తమన్. ఇదిలా ఉంటే తాజాగా తమన్ షేర్ చేసిన వీడియో ఇప్పుడు అందరిని ఎమోషనల్ అయ్యేలా చేస్తుంది. తమన్ షేర్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. "కళ్లల్లో నీళ్లు తిరిగాయి.. మనసంతా సంతోషంతో నిండిపోయింది.. ఇదే ఆనందమంటే" అంటూ ఓ ట్వీట్ చేశారు తమన్. అంతలా ఈ ట్వీట్ లో ఏముందంటే.. ఈ వీడియోలో ఓ పెద్దాయన హైవే పక్కన కూర్చొని జండా ఊపుతూ కనిపించాడు. ఓ హెూటల్ ముందు కూర్చొని జండా ఊపుతూ.. ఆ హెూటల్ కు వచ్చి భోజనం చేయండి అంటూ చెప్తున్నాడు. అంత మండుటెండలో కాళ్లకు చెప్పులు లేకుండా.. అంత కష్టపడుతున్న ఆ పెద్దయనను చూసి అటుగా కారులో వెళ్తున్న ఓ కుర్రాడు మానవత్వం చాటుకున్నాడు. ఇంత ఎండలో కాళ్లకు చెప్పులేకుండా.. కనీసం గొడుకు కూడా లేకుండా ఉన్నావ్ ఏంటి అని అడగ్గా..? ఏం చేయమంటావ్ బాబు.. హెూటల్ వాళ్లు గొడుగు కొంటాం అని అన్నారు.. చెప్పులు అయితే రాత్రి కుక్కలు కొరికేశాయ్ అని తెలిపాడు. దాంతో చలించిపోయిన ఆ కుర్రాడు.. ఓ గొడుగు, చెప్పులతో పాటు ఓ జ్యూస్ బాటిల్ కూడా కొనుకొచ్చి ఇచ్చాడు. ఆ కుర్రాడు చూపించిన దయకు చాలా కృతజ్ఞతలు బాబూ అంటూ ఆ కుర్రాడి చేతిని ముద్దాడాడు ఆ పెద్దాయన. ఈ వీడియోను తమన్ షేర్ చేశారు.

# వెంకట్రావుపేటలో కళంలో మిర్చిని తగులబెట్టిన దండగులు

- సుమారు 11 లక్షల రూపాయల నష్టం

**కొత్తగూడెం,మార్చి10( వెలుతురు):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో కళ్లంలో ఆరబెట్టిన మిర్చిని తగలబెట్టారు గుర్తుతెలియని దుండగులు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం చెప్తున్నారు. ఇది ఎవరు చేశారో.. ఎందుకు చేశారో తెలియదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు పురుషోత్తం కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం.. సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి..ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

- రాజకీయంగా ఫైట్ చేస్తా
- త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి




**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):**
తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లో ఫైట్ చేస్తానని.. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడించారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. 'ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. ఈ కథలో నా ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుంది. ఈ ఉగాదికి సినిమా కథ విని.. వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తాం. పీసీసీ, సీఎం అనుమతి తీసుకొని నటిస్తాను' అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు జగ్గారెడ్డి. అదే 'జగ్గారెడ్డి...వార్ ఆఫ్ లవ్' అనే టైటిల్‌ను ఖారారు చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందన్నారు. తాను రాజకీయంగా షాక్‌లో ఉన్నట్లు తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుము అని తెలిపారు. అనుకోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని.. దానిపై రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీని సమయం అడిగానని అన్నారు. కుసుమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీసీఎ భట్టి విక్రమార్కకు చెప్పానన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు.

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా స్వర్ణాంధ్ర

- పి-4కు అనుగుణంగా అభిప్రాయ సేకరణ



**విజయవాడ,మార్చి10( వెలుతురు):**
సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర అ 2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు జీరో పావర్టీ-పీ4 విధానం అమలుకు కసరత్తు జరుగుతోందని.. ఈ ప్రయాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్రఅ2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన పేదరికం నిర్మూలనం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారంచుట్టనుందని.. ప్రభుత్వం, దాతలు, ప్రజాభాగస్వామ్యంతో పేదరికం లేని సమాజం లక్ష్యంగా ఈ పీ4 విధానం అమలుకానుందని వివరించారు. ముఖ్యంగా యువతకు జ్ఞానం, నైపుణ్యాలు అందించడం, ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు, సుస్థిర ఉపాధి అవకాశాల సృష్టి, వృద్ధికి దోహదం చేసే మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. సమాజం నుంచి పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు తోడు సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా భాగస్వాములను చేయడం పీ4 విధానమని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంపై ప్రజల నుంచి సూచనలు తీసుకోవడం జరుగు తోందన్నారు. ఈ నెల 25వ తేదీలోగా అభిప్రాయాలు తెలియజేసి.. ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవితానికీ ప్రగతిలో భాగస్వాములు కావాలని, మీ సలహాలను ప్రశంసిస్తూ ఒక ప్రశంసా పత్రం కూడా అందించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

- ఆయన వల్లే కోవర్డుల టాపిక్ తెచ్చిన రాహుల్
- గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దామనుకున్నాం.. బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్



**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):**
రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ స్థానాల్లో పలువురికి నిరాశ

- ఉన్న మూడు సీట్లలో కొందరికే చాన్స్
- పార్టీ నిర్ణయమే శిరోధార్యమన్న బుద్దా, వర్మలు






**విజయవాడ,మార్చి10( వెలుతురు):**
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి టిక్కెట్లు ఆశించి భంగపడ్డ టిడిపి నేతలు నిర్వేదం ప్రకటించారు. పొతతులకు తోడు ఉన్న మూడు సీట్లలో సర్దుబాట్ కారణంగా తమకు సీటు దక్కలేదని ప్రకటించారు. బుద్దా వెంకన్న, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వఇఎస్ వర్మలు తమకు టిక్కెట్లు దక్కకపోవడంతో ఆవేదన చెందినా, అంతిమ నిర్ణయం పార్టీ అధినేతదేనని అన్నారు. పొత్తులో పోగా మిగిన మూడు ఎమ్మెల్సీలకు అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది.. ఐదు స్థానాలను ఎన్నికలు జరగనుండగా.. జనసేన, బీజేపీకి తలో సీటు కేటాయించి.. మిగతా మూడు స్థానాలకు కావలి గ్రీష్మ.. బీద రవిచంద్ర.. బీటీ నాయుడు పేర్లను ఖరారు చేశారు . ఇప్పటికే జనసేన అభ్యర్థిగా నాగబాబు నామినేషన్ దాఖలు చేయగా.. సోము వీర్రాజు పేరును సోమవారం ఖరారు చేసింది బీజేపీ.. అయితే, గత ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన బుద్దా వెంకన్నకు సర్దుబాట్లలో భాగంగా సీటు దక్కలేదు.. కానీ, ఈ సారి ఎమ్మెల్సీ సీటు వస్తుందనే నమ్మకంతో ఉన్న ఆయనకు అది సాధ్యం కాలేదు.. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ తనకు రాకపోవటంపై మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.చంద్రబాబు నాయుడు నాకు దేవుడు.. నేను ఆయన భక్తుడిని అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బుద్దా వెంకన్న.. దేవుడు కూడా అప్పుడప్పుడు పరీక్ష పెడతాడు.. కానీ, నాకు పదవి వచ్చినా.. రాకపోయినా.. అంకిత భావంతో పనిచేస్తాను అని స్పష్టం చేశారు.. రాజకీయాల్లో పదవి అనేది ఒక క్రీడగా అభివర్ణించిన ఆయన.. ఒక్కోసారి పదవి వస్తుంది.. ఒక్కోసారి రాదు.. ఏ సందర్భంలో నైనా నేను ఒకేలా ఉంటాను అని పేర్కొన్నారు.. నాకు పదవి రాకపోయినా బాధ పడను అని వ్యాఖ్యానించారు.. అనేక ఈక్వేషన్స్ తో ఎమ్మెల్సీల ఎన్నిక జరిగిందన్నారు.. కొత్త ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వటం సరైందే అన్నారు. తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో కార్యకర్తలతో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ పదవి దక్కకపోవడంపై ఆయన మాట్లాడారు. 'రాజకీయాల్లో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలోనే పదవులు విభజించాలంటే మదనపడతాం. అలాంటిది రాష్ట్రవ్యాప్తంగా పదవులు ఇవ్వాలంటే అనేక ఇబ్బందులు ఉంటాయి. ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం. తెదేపా అధినేత, సీఎం చంద్రబాబుతో 23 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో సమస్యలపై పనిచేశాం. చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలకు నాతో పాటు నా కుటుంబం, పిఠాపురం నియోజకవర్గ తెదేపా కార్యకర్తలు కట్టుబడి ఉంటారు. పార్టీ కార్యకర్తల కష్టాల్లో తోడుగా ఉంటాం' అని వర్మ తెలిపారు.

# గరిమెళ్ల పార్థివదేహానికి పలువురి నివాళి

- నేడు తిరుపతిలో అంత్యక్రియలకు ఏర్పాట్లు





**తిరుపతి,మార్చి10( వెలుతురు):**
బాలకృష్ణ ప్రసాద్ పార్థివ దేహానికి మంగళవారం తిరుపతిలో అంత్యక్రియలు జరగనున్నాయి. ఆదివారం గుండెపోటుతో మరణించిన గరిమెళ్లకకు అనేకులు సంతాపం తెలిపారు. ఆయన భార్య పేరు జి.రాధ. అమెరికాలో ఉన్న ఆయన కుమారులు పవన్‌కుమార్, అనిల్‌కుమార్ మంగళవారం తిరుపతికి చేరుకోనున్నారు. వారు వచ్చాక అంత్యక్రియలు పూర్తి చేస్తారు. చిన్న కుమారుడు అనిల్‌కుమార్‌తో కలిసి బాలకృష్ణ ప్రసాద్ పలు సంగీత కార్యక్రమాల్లో పాటలు పాడారు. తిరుపతి భవానీనగర్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్న బాలకృష్ణ ప్రసాద్ గృహం సంగీత పాఠశాలలా ఉంటుందని ఆయన అభిమానులు, శిష్యులు చెబుతుంటారు. ఆయన ఎందరికో అన్నమాచార్య కీర్తనలు పాడడం నేర్పారు. వేలమంది శిష్యులను అక్కున చేర్చుకొని విద్యను అందరికీ పంచారు. సంప్రదాయ కర్ణాటక సంగీతంతో పాటు లలిత, జానపద సంగీతంలోనూ పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ఆయనకు తంబుర వాయిద్యం అంటే మక్కువ. తితిదే ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన మధుర గాత్రంతో శ్రీవేంకటేశ్వరస్వామి కృపాకటాక్షాలకు ఆయన పాత్రులయ్యారని, అలాంటి మహనీయుడు మనల్ని వదిలి వెళ్లడం బాధాకరమని పేర్కొన్నారు. '1978 నుంచి 2006 వరకు తితిదేలో ఆస్థాన గాయకుడిగా పనిచేసిన గరిమెళ్ల.. 600లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేశారు. సంప్రదాయ కర్ణాటక, జానపద, లలిత సంగీతంలోనూ ప్రవీణులైన ఆయన శ్రీవారి సేవలో తరించారు' అని ఆదివారం 'ఎక్స్'లో చంద్రబాబు కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతిపై జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. 'ఈ తరానికి అన్నమాచార్య కీర్తనలను చేర్చేందుకు ఆయన ఎంతో తపించి పలు కార్యక్రమాలు నిర్వహించారు. బాలకృష్ణ ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నా' అని పేర్కొన్నారు. సంప్రదాయ, జానపద, లలిత సంగీతాల్లో తనదైన ముద్ర వేసిన గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటని మంత్రి నారా లోకేశ్ అన్నారు. తితిదే ఆస్థాన సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ మృతిపై తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, అధికారులు, ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహం వద్ద అనేకులు నివాళి అర్పించారు. అన్నమయ్య పదార్చనకే అంకితమై.. అనుదినం తన స్వరమాధుర్యంతో పండిత పామరులందరినీ భక్తి పారవశ్యంలో ముంచెత్తిన విఖ్యాత సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ (76) స్వరం మూగబోయింది. తిరుపతి భవానీనగర్‌లో తన స్వగృహానికి సమీపంలో నడకకు వెళ్లిన ఆయన ఆదివారం గుండెపోటుతో కన్నుమూశారు. ప్రతి శు క్రవారం తితిదే ఆలయాల్లో ఆయన ప్రత్యక్షగానం ఇక వినిపించదనే చేదునిజాన్ని ఆయన శిష్యబృందం, అన్నమాచార్యుల అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ 1948 నవంబరు 9న రాజమహేంద్రవరంలో కృష్ణవేణి, నరసింహారావు దంపతులకు జన్మించారు. కర్ణాటక సంగీతంలో డిప్లొమా చేశారు. ఆల్ ఇండియా రేడియోలో ఏ గ్రేడ్ గాయకులుగా రాణించారు. తితిదేకి చెందిన అన్నమాచార్య ప్రాజెక్టులో 1978లో గాత్ర కళాకారుడిగా ప్రవేశించి ఆస్థాన విద్వాంసుని హోదాకు ఎదిగారు. సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి ఆయన గురువు. గరిమెళ్ల వెయ్యికి పైగా అన్నమాచార్య కీర్తనలకు సంగీతాన్ని అందించడమే కాకుండా తితిదే కోరిక మేరకు 800 పాటలను రికార్డింగ్ చేశారు. 50కి పైగా శాస్త్రీయ కృతులను విడుదల చేశారు. 300కు పైగా లలిత సంగీత పాటలకు గాత్రాన్ని అందించారు. అహోబిల మఠం ఆస్థాన గాయకుడిగా వ్యవహరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నుంచి 2023 ఫిబ్రవరి 23న కేంద్ర సంగీత, నాటక అకాడమీ అవార్డును గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ అందుకున్నారు. శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు, కేంద్ర సంగీత, నాటక అకాడమీ అవార్డును గరిమెళ్ల అందుకున్నారు. దేశవిదేశాల్లో 6వేల సంగీత కచేరీలు చేయడం విశేషం. తితిదే ద్వారా అన్నమాచార్యులకు సంబంధించి 12 ప్రచురణలు అందించారు. 25కు పైగా రాగాలను అన్నమయ్య పాటలు, స్వీయకృతులకు సృష్టించారు. ఈ నెల 6న యాదగిరిగుట్టలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో సైతం ఆయన తన గీతాలాపనతో ఆధ్యాత్మికతను పంచారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com